# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 275, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 19- డిసెంబర్ - 2024




విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి

## 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన

నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు వసూలు చేశామన్న కేంద్ర మంత్రి

మిగతా ఎగవేతదారుల నుంచి మరో 7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి



అంబేద్కర్ వివాదంపై స్పందించిన ప్రధాని మోదీ..

## రాహుల్, ఖర్గేలతో భేటీ

అంబేద్కర్‌తో లింకున్న అయిదు ప్రాంతాలను

తమ ప్రభుత్వం డెవలప్ చేస్తోంది

అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం, మర్యాదలో లోటు లేదన్నారు

షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

జమిలి ఎన్నికల బిల్లుపై

వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు



- జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల
- బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాల నుకుంటున్నారని విమర్శ
- లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య

# ఆ నిర్ణయమే అటు రాష్ట్ర, ఇటు పార్టీ భవిష్యత్తును మార్చింది!

- ఒక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రను మార్చేసింది
- ఒక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రను మార్చేసింది
- ప్రకాశవంతమైన రేపటి కోసం చీకటిని చీల్చుకుంటూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం
- నారా లోకేష్ ను పోరాట యోధుడిగా.. పార్టీ, రాష్ట్ర భవిష్యత్తును మార్చిన రాజకీయ యువ చాణక్యుడిగా పార్టీ గుర్తు చేసుకుంది




**అమరావతి,:** అవును... ఒక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రను మార్చేసింది. ఉచ్చనీచాలు మరిచిన నేతల నుంచి అవమానాలు ఎదుర్కొన్న యువనేతను నాయకుడిని చేసింది. అద్భుతాలు జరిగే ముందు ఎవరూ గుర్తించరు.. జరిగిన తర్వాత గుర్తించాల్సిన అవసరం లేదు అని అంటారు. గత ఏడాది జనవరి 27న కుప్పం నుంచి నారా లోకేష్ యువగళం యాత్ర ప్రారంభమైనప్పుడు చాలా మంది ఇది అద్భుత భవిష్యత్తుకు నాంది అని గుర్తించనివారు ఉన్నారని అంటారు. అవహేళన చేసినవారి సంఖ్యా ఎక్కువేనని చెబుతారు. అయితే చాలా మంది అంచనాలకు ఏమాత్రం అందకుండా.. ప్రకాశవంతమైన రేపటి కోసం చీకటిని చీల్చుకుంటూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రనే మార్చేసింది. అది అటు టీడీపీ మిగతా..2లో

వాతావరణశాఖ భారీ హెచ్చరిక...

## అప్రమత్తమైన ఏపీ

**అమరావతి,:** ఒకవైపు చలి, మరోవైపు ముసురు వాతావరణంతో ఏపీలో చిత్రమైన పరిస్థితి నెలకొంది. దీనికితోడు ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతుండటంతో మిగతా..2లో



## ఏపీలో జికా వైరస్ కలకలం – బిగ్ అలర్ట్..!!

**అమరావతి,:**ఏపీలో జికా వైస్ కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ లక్షణాలు కనిపించాయి. మిగతా..2లో



జల్ జీవన్ మిషన్ లో గత వైసీపీ ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది



విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్ షాప్

జల్ జీవన్ మిషన్ ను బలోపేతం చేస్తామన్న పవన్

ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య మిగతా..2లో

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

గతంలో అనుమతులిచ్చి ఆ తర్వాత రద్దు చేస్తే అక్రమమే అవుతాయని వెల్లడి



హైడ్రా రాకముందు అనుమతులిచ్చిన కట్టడాలను కూల్చబోమన్న రంగనాథ్

ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వ్యాపార కట్టడాలను కూల్చక తప్పదని స్పష్టీకరణ


హైదరాబాద్ : అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతంలో అనుమతులిచ్చి తర్వాత మిగతా..2లో

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైఎస్ జగన్



కర్నూలు,: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ బుధవారం కర్నూలులో పర్యటించారు. జీఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ కె. చతుర, డాక్టర్ కె. నిఖిల్‌లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. జగన్ రాకతో కర్నూలు కోలాహలంగా మారింది. ఆయన్ని ఫొటో తీసేందుకు, సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు. వారందరికీ అభివాదం చేసి ముందుకు కదిలారాయన.

# ఆ ఇద్దరు కలిసి దేశ పరువు తీశారు



- ప్రధాని మోదీ, అదానీ అనుబంధం మన దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోంది
- నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు
- దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారు
- చట్ట సభల్లో నిరసన తెలియచేస్తామని స్పష్టం చేశారు
- అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, : ప్రధాని మోదీ, అదానీ అనుబంధం మన దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని మౌనంపై దేశవ్యాప్త నిరసనలకు ఏఐసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ర్యాలీ చేపట్టారు. మిగతా..2లో

# దమ్ముంటే ఫార్ములా - ఈ రేస్ అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ పెట్టండి

- సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ
- ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది
- నిజానికి ఫార్ములా–ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది
- ఫార్ములా–ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు



హైదరాబాద్ : దమ్ముంటే ఫార్ములా - ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా–ఈ మిగతా..2లో

## విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి
# 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

**న్యూఢిల్లీ,:** బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్తుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకులకు జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు. మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు. మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## అంబేద్కర్ వివాదంపై స్పందించిన ప్రధాని మోదీ..
# రాహుల్, ఖర్గేలతో భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి అమిత్ షా.. తన ప్రసంగంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించినట్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించారు. అంబేద్కర్‌తో లింకున్న ఐదు ప్రాంతాలను తమ ప్రభుత్వం డెవలప్ చేస్తోందన్నారు. చైత్య భూమి అభివృద్ధి అంశం కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ అంశాన్ని తమ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. అక్కడికి వెళ్లి ప్రార్థన చేసినట్లు మోదీ చెప్పారు. ఢిల్లీలోని అలీపూర్ రోడ్డులో అంబేద్కర్ తన చివరి రోజుల్ని గడిపారని, ఆ ప్రాంతాన్ని కూడా డెవలప్ చేస్తున్నట్లు వెల్లడించారు. లండన్‌లో ఆయన నివసించిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకుని డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం, మర్యాదలో లోటు లేదన్నారు. అంబేద్కర్ వల్లే తాము ఇక్కడ ఉన్నట్లు మోదీ చెప్పారు. అంబేద్కర్ విజన్‌ను పూర్తి చేసేందుకు గత దశాబ్ద కాలం నుంచి తమ నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి తొలగించామన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశామన్నారు. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల్ యోజన లాంటి తమ పథకాలన్నీ పేద, అణగారిన ప్రజల జీవితాలను మార్చినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తోందని, ఆ పార్టీ అబద్దాలతో అంబేద్కర్‌ను అవమానిస్తోందని, వాళ్లు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దశాబ్దాలుగా ఓ పార్టీ, ఓ కుటుంబం.. అన్ని రకాలుగా అంబేద్కర్ వారసత్వాన్ని, ఎస్సీ, ఎస్టీ వర్గాలను నిర్వీర్యం చేసిందని ప్రధాని తన ట్వీట్‌లో విమర్శించారు. జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్‌పర్సన్ ఎంపిక నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గేతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అంబేద్కర్ పేరును పదేపదే ప్రతిపక్షాలు జపిస్తున్నాయని, ఆ పార్టీలకు అదో ఫ్యాషన్ అయిపోయినట్లు అమిత్ షా తన రాజ్యసభ ప్రసంగంలో మంగళవారం పేర్కొన్నారు. అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడిని ప్రార్థిస్తే, వాళ్లు స్వర్గానికి వెళ్లేవారు అని షా తెలిపారు. దీన్ని విపక్షాలు తప్పుపట్టాయి. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి.

## జమిలి ఎన్నికల బిల్లుపై
# వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు

**అమరావతి,:** భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి కొనసాగుతూనే ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి బీజేపీ రాజ్యాంగం అమల్లోకి తెచ్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ క్రమంలోనే జమిలి ఎన్నికల బిల్లులను బీజేపీ లోక్‌సభలో ప్రవేశపెట్టిందని అన్నారు. పూర్తి మెజార్టీ లేకపోయినా రాజ్యాంగ వ్యతిరేకంగా బిల్లులను ప్రవేశపెట్టడం బీజేపీ నిరంకుశ విధానానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇది ఫక్తు నియంతృత్వ చర్య అని వ్యాఖ్యానించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఈ జమిలి ఎన్నికల బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని షర్మిల తెలిపారు. రాజ్యాంగ సవరణలకు కావాల్సిన మూడింట రెండొంతుల మెజారిటీ బీజేపీకి లేదని లోక్‌సభలో ఓటింగ్‌తో తేలిందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం పడిపోతే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కుప్పకూలాలని ప్రశ్నించారు. ఇందులో ఏమన్నా అర్థముందా అని మండిపడ్డారు. సభలో రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు మోదీ సర్కారు ప్రయత్నించిందన్నారు. చివరకు ఓటింగ్ వ్యవహారం బీజేపీకే బెడిసికొట్టిందని తెలిపారు. రాజ్యాంగంలోని ఇటువంటి కీలకాంశాలను సవరించే అధికార పరిధి పార్లమెంటుకు లేదని షర్మిల తెలిపారు. జమిలి ఎన్నికలు జరపాలంటే కేంద్ర, రాష్ట్రాల చట్టసభలకు నిర్ణీత కాల వ్యవధి కల్పించే ఆర్టికల్ 83, 172లను కూడా సవరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీల గడువును లోక్‌సభతో ముడిపెట్టడం ప్రజా తీర్పును అపహాస్యం చేయడమే అని విమర్శించారు. తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఐదేళ్ల కాలానికి ఎన్నుకునే హక్కు ప్రజలకు ఉంటుందని తెలిపారు. జమిలి ద్వారా దానికి గండికొట్టే అధికారం కేంద్రానికి లేదని చెప్పారు. దేశంలో నియంతృత్వాన్ని తీసుకురావడమే బీజేపీ ఉద్దేశమని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించే జమిలి ఎన్నికల బిల్లుల ఆమోదానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించదని స్పష్టం చేశారు.

## జల్ జీవన్ మిషన్ లో గత వైసీపీ ప్రభుత్వం
## రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది

**అమరావతి,:** గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్ లో గత ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విజయవాడలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జల్ జీవన్ మిషన్ ను మరింత బలోపేతం చేస్తామని పవన్ తెలిపారు. నీటి సమస్యతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని... ఈ సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలని చెప్పారు. జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకుని జల్ శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నిరంతరం పరిశుభ్రమైన నీటిని అందించాలనే ఆకాంక్షతో జల్ జీవన్ మిషన్ ప్రారంభమయిందని చెప్పారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

## వాతావరణశాఖ భారీ హెచ్చరిక... అప్రమత్తమైన ఏపీ

రాబోయే రెండు మూడురోజుల్లో మరింత బలపడుతుందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం వెల్లడించింది. బలపడిన తర్వాత అల్పపీడనం తమిళనాడు తీరంవైపు సాగుతుందని, దీని ప్రభావంతో ఏపీ, తమిళనాడు, యానాంలో భారీ వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు బుధవారం ప్రకాశం, బాపట్ల, కృష్ణా, విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే తిరుపతి, నెల్లూరు, శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియనున్నాయి.అలాగే తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాలో భారీ వానలు పడటానికి అవకాశం ఉంది. అల్పపీడనం వాయుగుండంగా మారనుందని అధికారులు తెలిపారు. దీనివల్ల పంటపొలాల్లో వ్యవసాయం చేస్తున్న అన్నదాతలకు కష్టాలు ఎదురుకానున్నాయి. ఇప్పటికీ సంక్రాంతికి ఇంటికి పంట రావాల్సి ఉండగా వర్షాల వల్ల నెలరోజులు ముందుగానే కోతకు సిద్ధమయ్యారు. ధాన్యంలో 25 శాతం తేమ ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని ఏపీ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీచేసింది. వేటకు వెళ్లినవారు తిరిగి రావాలి రాష్ట్ర విపత్తులు, నిర్వహణ సంస్థ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతోపాటు రైల్వే శాఖను విశాఖపట్నం వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో దక్షిణ కోస్తాలో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మత్స్యకారులెవరూ సముద్రంలో వేటకు వెళ్లవద్దని, వెళ్లినవారు తిరిగిరావాలని సూచించింది. పొలాల్లో పంటలు వేస్తున్న రైతులు వాతావరణశాఖ చేసిన సూచనలవల్ల ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గిట్టుబాటు ధర కోసం నానా ప్రయత్నాలు చేస్తున్నామని, ఇటువంటి పరిస్థితుల్లో తిరిగి వర్షాలు పడితే అన్నదాతలను ప్రభుత్వమే ఆదుకోవాలని, ఇప్పుడున్న పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడంతోపాటు రాబోయే కాలంలో పంటలు వేసేందుకు పెట్టుబడి సాయాన్ని అందించాలని కోరుతున్నారు.

## ఏపీలో జికా వైరస్ కలకలం - బిగ్ అలర్ట్..!!

**అమరావతి,:**ఏపీలో జికా వైస్ కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ లక్షణాలు కనిపించాయి. దీంతో, స్థానికులు ఆందోళ నకు గురయ్యారు. వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. బాలుడి రక్త నమూనాలను పూణే ల్యాబ్ కు పంపారు. బాలుడికి చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. స్పందించిన ప్రభుత్వం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. బాలుడు గ్రామంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కరోనా తరువాత అందరినీ భయపెట్టిన జికా వైరస్ మరోసారి కనిపించింది. జికా వైరస్ లక్షణాలతో ఆరేళ్ల బాలుడుని గుర్తించారు. వెంటనే స్థానిక యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకుంది. బాలుడి రక్త పరీక్షలు సేకరించింది. ఆ గ్రామంలో ఇంకా ఎవరైనా అనారోగ్యానికి గురయ్యారా అని ఆరా తీస్తోంది. ఎవరూ ఎటువంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని చెబుతోంది. ఇదే సమయంలో జిల్లా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. బాలుడికి జికా వైరస్ సోకిందని నిర్ధరణ కాలేదని చెప్పారు. బాలుడికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు చెన్నైకు తరలించామని వెల్లడించారు. వ్యాధి సోకిన బాలుడికి మెరుగైన చికిత్స అందిస్తామని మంత్రి ఆనం ప్రకటించారు. అదే విధంగా బాలుడి కి జికా వైరస్ సోకిందనే అనుమానంతో గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి మెరుగ్గానే ఉందని..ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గ్రామంలో మొత్తం 150 గృహాలు ఉండగా ప్రతి కుటుంబానికీ వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జ్వరాలు సోకిన వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎవరూ పుకార్ లను నమ్మవద్దని సూచించిన మంత్రి ఆనం..అదే సమయంలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని గ్రామస్థులను కోరారు.

# మీరు ప్రజల వైపా..? అదానీ వైపా..?

మొదటి పేజి తరువాయి

నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారని మండిపడ్డారు. అదానీ, ప్రధాని కలిసి దేశ పరువు తీశారని విమర్శించారు. జేపీసీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ విషయంలో ప్రధానిని అడిగినా, కడిగినా కనీసం మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్ కోసం నిరసన తెలపడం, చట్ట సభలను స్తంభించడం చేస్తామన్నారు. ఎన్ని నిరసనలు చేసినా మోదీ దిగిరావడం లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. దేశం కోసం రోడెక్కుతామని.. చట్ట సభల్లో నిరసన తెలియచేస్తామని స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ సన్నాసులు ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తారు అని అంటున్నారు. నేను చేయను. మీరు చేయండి. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల వైపా? అదానీ ప్రధాని వైపా కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత చెప్పాలి. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం భయపడుతోంది"అంటూ వ్యాఖ్యలు చేశారు.

అందుకే రోడ్లపైకి వచ్చాం...

త్వరలో రాష్ట్రపతి భవన్ కూడా ముట్టడిస్తామన్నారు. అదానీ విషయంలో వైఖరి ఏంటో రేపు పొద్దున్న వరకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ విషయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు




రాజ్యసభ చైర్మన్‌కు లేఖ రాయాలన్నారు. ప్రజాకోర్టులో ప్రధానిని శిక్షించేదాక కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందని.. ప్రధాని పట్టించుకోవడం లేదనే రోడ్లపైకి రావాల్సి వచ్చింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### పోటాపోటీ నిరసనలు...

మరోవైపు రాజ్‌భవన్ వద్ద కాంగ్రెస్ ఆందోళన చేస్తుండగా.. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నిరసనకు దిగింది. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేయగా... అదే సమయంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ నిరసన చేపట్టింది. అదాని రేవంత్ భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ప్రధాని, రేవంత్ రెడ్డి కలిసిన ఫోటోలు ప్రదర్శిస్తూ అసెంబ్లీ లాబీల నుంచి మీడియా పాయింట్ వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ర్యాలీగా వెళ్లారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ నిరసనలతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# ఆ నిర్ణయమే అటు రాష్ట్ర, ఇటు పార్టీ భవిష్యత్తును మార్చింది!

మొదటి పేజి తరువాయి

అది అటు టీడీపీ భవిష్యత్తుతో పాటు రాష్ట్ర భవిష్యత్తు మార్పుకు కీలక నాంది అని చెప్పొచ్చు. అవును... ఒక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రను మార్చేసింది. ఉచ్చనీచాలు మరిచిన నేతల నుంచి అవమానాలు ఎదుర్కొన్న యువనేతను నాయకుడిని చేసింది.. టార్చ్ బేరర్ ని చేసింది! అటు తనను, ఇటు ప్రజలను వేధించిన పాలకులకు చరమగీతం పాడింది. ఫలితంగా అది ప్రజా విజయంగా మారింది. ఆ యువగళంతో రాటు తేల్చిన నేతే.. నేడు యువ నాయకుడిగా పార్టీలోనూ, కీలక శాఖలకు మంత్రిగా అటు ప్రభుత్వంలోనూ కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో యువగళం పూర్తై ఏడాది పూర్తి చేసుకుంటున్న వేళ.. నారా లోకేష్ ను పోరాట యోధుడిగా.. పార్టీ, రాష్ట్ర భవిష్యత్తును మార్చిన రాజకీయ యువ చాణక్యుడిగా పార్టీ గుర్తు చేసుకుంటుంది. నాడు ప్రజా మద్దతుతో, ప్రజలు మమేకమవ్వడంతో మొదలైన యాత్రకు.. రోజులు గడిచేకొద్దీ, ముందుకు సాగే కొద్దీ ఆదరణ, స్పందన పెరిగింది. ఈ సమయంలో ప్రజ సమస్యలపై అవగాహన పెంచుకుంటూ.. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అవలోకనం చేసుకుంటూ.. నాటి ప్రభుత్వంపై ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో గ్రహిస్తూ ముందుకు సాగారు. ప్రజలతో మమేకం అవుతూ వారికి దగ్గరయ్యారు. యాత్ర సాగే కొద్దీ స్పందన పెరిగింది. ప్రజా సమస్యలపైన అవగాహన వచ్చింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారో అర్ధమైంది. ప్రభుత్వం పైన ఎంత వ్యతిరేకత ఉందో గుర్తించారు. తమ పార్టీలో సమస్యలను తెలుసుకున్నారు. అదే ఎన్నికల్లో మేనిఫెస్టోతో పాటుగా అభ్యర్థుల ఖరారులో కీలకంగా మారింది. కుప్పంలో ప్రారంభమైన ఈ యాత్ర 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2028 గ్రామాలు మీదుగా 226 రోజులు కొనసాగింది. ఆ సమయంలో మొదట్లో లోకేష్ యాత్రను లైట్ తీసుకున్నట్లు కనిపించిన



పాలకులు.. రోజులు గడిచే కొద్దీ ఈ యాత్రే తమకు చెక్ పెట్టబోతుందని గ్రహించారో ఏమో కానీ.. అడుగడుగునా అవరోధాలు సృష్టించారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. అయినప్పటికీ, ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ, ప్రతీ రోజు సుమారు వెయ్యి నుంచి పదిహేను వందల మంది నాయకులు, కార్యకర్తలతో కలిసేవారు నారా లోకేష్. ఈ నేపథ్యంలోనే.. వారి దగ్గరకు వచ్చిన నాయకుల నుంచి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేవారు. అన్ని వర్గాలతోనూ మమేకమయ్యేవారు. ఇబ్బందులు పెట్టేకొద్దీ రాటు తేలుతూ, మరింత మెరుపును సంతరించుకుంటూ అన్ని వర్గాలతోనూ లోకేష్ మమేకమయ్యారు. సమస్యలతో వచ్చిన వారికి "నేనున్నాను" అని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్కిల్ డెవలప్ మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ 9న పాదయాత్రకు విరామం ఇవ్వాల్సి వచ్చింది! సంక్షోభ సమయంలోనే నాయకుడి సమర్ధత తెలుస్తుందని అంటారు. ఈ క్రమంలో తన తండ్రి, పార్టీ అధినేత అరెస్టై జైల్లో ఉన్న సమయంలో లోకేష్ పై పెద్ద బాధ్యతే పడింది. అటు బాబు అరెస్టుతో పార్టీలో అలజడి లేకుండా, కేడర్ లో అలసత్వం అలుముకోకుండా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటారు. తన తండ్రి కేసులో ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు చేస్తూ, అదే సమయంలో గల్లీలోని ప్రతీ నాయకుడు, కార్యకర్తలో నిరాస నిస్పృహలు అలుముకోకుండా నడుచుకున్నారు. ఇదే సమయంలో పొత్తులపైనా అటు ఢిల్లీలో కసరత్తు మొదలైందని అంటారు. అది కూడా నేటి పరిస్థితులకు కీలక మలుపు అని అంటారు. ఇక ఈ యువగళం పాదయాత్ర వేళ నారా లోకేష్ పై మొత్తం 25 కేసులు నమోదు అయ్యాయి! ఇదే సమయంలో సుమారు 40 మంది యువగళం వాలంటీర్లపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపారు. విదేశాల్లో ఉన్నవారితో కలిసి 46 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. ఇవన్నీ లోకేష్ ను కృంగదీయలేదు సరికదా.. ఆయనలో మరింత కసిని పెంచాయి. ఈ సమయంలోనే రెడ్ బుక్ ఆలోచన చేశారని అంటారు. ఇందులో భాగంగా... నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పవంటు హెచ్చరించారు. నాటి హెచ్చరికలనే నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేసి చూపిస్తున్నారు. ఈ యువగళంలో మరో కీలక విషయం.. ప్రజల సమస్యలు వింటూ నిర్వహించిన సమావేశాలు! అవును... లోకేష్ యువగళంలో మొత్తం 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండలు నిర్వహించి.. వీటిలో ప్రజల నుంచి వినతిపత్రాలు అందుకున్నారు. అనంతరం ఆగనంపూడి వద్ద యువగళం యాత్రను సరిగ్గా ఏడాది క్రితం ముగించారు. వాస్తవానికి దేశంలో మరే ఇతర పార్టీకీ లేని సైన్యం తెలుగుదేశానికి ఉంది. ఈ నేపథ్యంలో కార్యకర్తలకు ఏమైనా చేయాలని భావించిన లోకేష్.. భీమా సౌకర్యం కల్పించారు! ఇక మంత్రిగా కీలకమైన విద్యాశాఖ బాధ్యతలు చూసుకుంటూ, సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అటు ప్రజా దర్బార్ లో కష్టం ఉందంటే వెంటనే స్పందిస్తున్నారు. సోషల్ మీడియాలో అన్నా అని పిలిస్తే నేనున్నా అని అంటున్నారు.

# దమ్ముంటే ఫార్ములా - ఈ రేస్ అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ పెట్టండి

మొదటి పేజి తరువాయి




ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు. నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే నేను వివరంగా చెప్పడం జరిగింది. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి. మరోసారి చెబుతున్నాను. ఫార్ములా-ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేస్‌ను కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై
# హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

హైదరాబాద్ : అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతంలో అనుమతులిచ్చి తర్వాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమమే అవుతాయని, కాబట్టి అనుమతులు రద్దైన నిర్మాణాలు ఉంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా రాకముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమన్నారు. అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జులై 2024కు సిద్ధమై, వాటిలో నివాసముంటే హైడ్రా కూల్చివేయబోదన్నారు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదన్నారు. కొంతమంది పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలేనని వివరించారు. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టామని, చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళుతోందన్నారు. లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకొని ముందుకు సాగుతుందన్నారు. వివిధ సందర్భాలలో కోర్టు తీర్పులకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. ప్రభుత్వం దిశానిర్దేశనం మేరకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారులను కట్టబెట్టిందని తెలిపారు. గత 5 నెలల్లో హైడ్రా 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని తెలిపారు.

# ఇండియాకు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్



న్యూయార్క్: ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు ట్రంప్ . కాబోయే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్.. పన్నుల అంశంలో భారత విధానాన్ని తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాన్ని భారత్ వసూల్ చేస్తున్నదని, దానికి ప్రతీకారంగా మేం కూడా ట్యాక్స్‌ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఒకవేళ భారత్ పన్ను వసూల్ చేస్తే, వాళ్లకు కూడా మేం ట్యాక్స్ వేస్తామని, ఇది ప్రతిచర్యగా ఉంటుందని, దాదాపు అన్ని అంశాల్లో భారత్ అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నదని, కానీ తామేమీ ట్యాక్స్ వసూల్ చేయడం లేదని ట్రంప్ తెలిపారు. చైనాతో జరిగిన వాణిజ్య ఒప్పందంపై ప్రశ్న వేసిన సమయంలో.. ట్రంప్ ఈ సమాధానం ఇచ్చారు. ఇండియాతో పాటు బ్రెజిల్ కూడా తమ ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు ట్రంప్ ఆరోపించారు.

## రాజ్యసభలో అమిత్ షా చేసిన
# వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి

ఢిల్లీ: రాజ్యసభలో అమిత్ షా చేసిన ప్రసంగం వివాదాస్పదంగా మారింది. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ గురించి తప్పుడు వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్తో పాటు ఇతర ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు స్పీచ్లోని కొంత భాగాన్ని మాత్రమే కాంగ్రెస్ వైరల్ చేస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. మొత్తం చర్చను చూస్తే అమిత్ షా ఏం చెప్పారో అర్థమవుతుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ని అవమానించడాన్ని దేశం సహించదని అన్నారు. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. "బాబా సాహెబ్ రాజ్యాంగ రూపశిల్పి, దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి అతని అవమానాన్ని లేదా రాజ్యాంగాన్ని అవమానిస్తే దేశం సహించదు. ఆయన చేత మోంమంత్రి క్షమాపణ చెప్పాలి." అని రాహుల్ గాంధీ ఫేస్బుక్ పోస్టులో డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఆవరణలో మాట్లాడుతూ.. "వారు(బీజేపీ) రాజ్యాంగానికి వ్యతిరేకం, రాజ్యాంగాన్ని మారుస్తామని వారు గతంలో చెప్పారు, వారు అంబేద్కర్, ఆయన సిద్ధాంతాలకు వ్యతిరేకం, వారి పని అంబేద్కర్ రాజ్యాంగాన్ని ముగించడమే అని దేశం మొత్తానికి తెలుసు." అని అన్నారు. రాజ్యసభలో అమిత్ షా మాట్లాడుతూ.. ఇప్పుడు ప్రతిపక్షాలు అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని చెప్పడం ఫ్యాషన్ అయిపోయింది, ఇంతలా దేవుడు పేరు తలుచుకుంటే వారికి స్వర్గంలో చోటు లభించి ఉండేది అని అన్నారు. ఈ వ్యాఖ్యలే మొత్తం వివాదానికి కారణమైంది.

## జమిలి పై జెపిసి కమిటీలో ప్రియాంక గాంధీకి చోటు

న్యూఢిల్లీ: ఒకే దేశం, ఒకే ఎన్నికపై నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)లో ప్రియాంక గాంధీకి చోటు దక్కినట్లు సంబంధిత వర్గాలు ప్రకటించాయి. ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ నేతలు మనీష్ తివారి, రణదీప్ సుర్జీవాలా, జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపి సుఖ్ దేవ్ భగత్లతో పాటు నాలుగో సభ్యురాలిగా ప్రియాంక గాంధీ పేర్లను ప్రతిపాదించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తృణమూల్ కాంగ్రెస్ కూడా పలువురి పేర్లు ప్రతిపాదించింది. టిఎంసి నుండి సాకేత్ గోఖలే, కల్యాణ్ బెనర్జీలు ఉన్నారు. ఈ బిల్లులు రాజ్యాంగ విరుద్ధమని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ మీడియాతో అన్నారు. ఇది మన దేశ సమాఖ్య వాదానికి విరుద్ధం. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి లేదా పార్లమెంటుకు లోబడి ఉండవని టిఎంసి నేత కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. ఈ బిల్లులు రాష్ట్రాల అసెంబ్లీల స్వయంప్రతిపత్తిని తొలగిస్తాయని మండిపడ్డారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదని, ఓ జెంటిల్మెన్ కలను, కోరికను నెరవేర్చడమేనని పరోక్షంగా ప్రధాని మోడీపై నిప్పులు చెరిగారు. లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, అలాగే లోక్సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్సభలో ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతి పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రవేశపెట్ట డాన్ని వ్యతిరేకిస్తూ ఓటింగ్ కోరాయి. ఈ ఓటింగ్ లో 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పిం చడానికి మద్దతు ఇచ్చారు. దీనికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 198 మంది సభ్యులు బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో, వివాదాస్పద బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నిబంధనల మేరకు తీర్మానం తీసుకురా నున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు.

# జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం - విద్యావేత్త శ్రీనివాసరావు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : జమిలి ఎన్నికలు నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ప్రముఖ విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం రెంటచింతలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమిలి విధానంతో లాభాల కంటే నష్టాలే అధికమన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి, సమాఖ్య రాజ్యపాలన పద్ధతికి భంగకరమన్నారు. ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానంతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి దెబ్బతిని ప్రాంతీయ పార్టీల హక్కులకు భంగం వాటిల్లుతుందన్నారు. కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాల్లో ఒకే పార్టీ ఉండాలనే ఆరాటం, రాజకీయ నియంతృత్వం కోసం తపించే రాజకీయ పార్టీలు జమిలి ఎన్నికలను ఓ అస్త్రంగా మలుచుకోవాలని భావిస్తున్నాయని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఒకటవ నిబంధనలో భారత దేశాన్ని 'రాష్ట్రాల యూనియన్' గా పేర్కొన్నదని, కేంద్రంతో పాటు రాష్ట్రాలు బలంగా ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారన్నారు. దేశం సాధారణ సమయాలలో 'సమాఖ్య రాజ్యాంగం' గా కొనసాగుతుందని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. సమకాలీన భారతదేశంలో ప్రజలలో ప్రాంతీయ,సామాజిక ఆకాంక్షలు పెరగడంతో ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ప్రజలకు జాతీయ, రాష్ట్రస్థాయిలో స్థానిక ఆకాంక్షలు భిన్నంగా ఉంటాయన్నారు. లోకసభ ఎన్నికలలో ప్రజల ఆకాంక్షలు ఒక రకంగా ఉంటే, శాసనసభ ఎన్నికలలో మరో విధంగా ఉండవచ్చన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిత్వాలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. అందువల్ల జమిలి ఎన్నికలు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించవని, భారత రాజ్యాంగ మౌలిక లక్షణాల్లో సమాఖ్య విధానం, లౌకిక విధానంతో పాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముఖ్యమైందని గుర్తెరగాలన్నారు. భారతదేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రజల హక్కులు, స్వేచ్ఛ కాపాడేదిగా ఉంటుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గ్రహించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే జమిలి ఎన్నికల విధానాన్ని పార్లమెంటులో వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# వైసీపీ నాయకున్ని పరామర్శించిన.... నేదురుమల్లి



దక్కిలి, మండలం రిపోర్టర్ - విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): వెంకటగిరి నియోజవర్గంలోని దక్కిలి మండలం దక్కిలి కేంద్రం లోని కోళ్లపూడి వేణుగోపాల్ ఆరోగ్యం నుండి కోలుకొని వారి ఇంటికి విచ్చేశారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న..వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రామ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వైయస్సార్సీపి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడొద్దు అని భరోసా ఇచ్చారు. వారి వెంట దక్కిలి మండల నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# రోళ్లపాడులో చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆర్డిటి ఎకాలజీ అధికారులు.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలంలోని కడమకుంట్ల పంచాయతీలోని రోళ్ల పాడు గ్రామంలోని గ్రామ ప్రజల సమక్షంలో ఆర్డీటి ఏకాలజీ డిపార్ట్మెంట్ అధికారుల నేతృత్వంలో గ్రామ ప్రజలు సాగు నీటి సౌకర్యం కొరకు గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న పెద్ద వంక పరిసరాల్లో దాదాపు 20?లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు ఆర్థిటి సంస్థ, ఎకాలజీ డిపార్ట్మెంట్ అధికారులు రోళ్లపాడు గ్రామ ప్రజల ఆద్వర్యంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ ఎకాలజీ డైరెక్టర్ మురళినాథ్,కో ఆర్డినేటర్ భీమా లింగప్ప మాట్లాడుతూరాష్ట్రంలో పేద ప్రజల కుటుంబాల కోసం స్వచ్ఛంధ సంస్థలు ఆర్డిటి సంస్థ,జనరల్ ఎకాలజీ అధికారుల ఆద్వర్యంలో చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉన్నదని,భూమిలో భూగర్భ జలాలు దాదాపు 300మీటర్లు అడగంటి పోతున్నవని అందుకు భూగర్భ జలాలు అడుగంటిపోకుండా పల్లపు ప్రాంతాల నుంచి



లోతట్టు ప్రాంతాల వైపు ప్రవహించే నీరు నిలువ ఉండేందుకు చెక్ డ్యామ్ లు ఉపయోగకరంగా ఉంటాయని,అదేవిధంగా ఆర్డిటి సంస్థ నుంచి గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ చేసుకునేందుకు సేంద్రియ పద్ధతుల్లో స్లింకర్ల,డ్రిప్పు పైపులు,ఆర్గానిక్ దినుసులు,చిరు ధాన్యాలు,పప్పు దినుసులు మొదలైనవి అందిస్తారని ఇలాంటి మంచి అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆర్డిటీ టెక్నికల్ డైరెక్టర్.మురళీ నాథ్.ప్రాజెక్టు కో ఆర్డినేటర్.భీర లింగప్ప.సెక్టార్ టీమ్ లీడర్.నరసింహులు.ఆర్డిటీ ఇంజినీర్ బాలాజీ నాయుడు.ఎస్టీఓ చంద్ర శేఖర్ .గౌరవ సర్పంచ్ మస్తాన్ భీ భర్త బొజ్జులు సాహెబ్.సుంకయ్య.రోళ్లపాడు పి.వెంకటేశ్వర్లు.డ్రైవర్ వెంకటేష్.కోయిలకొండ నాగరాజు.రోళ్ళపాడు నారాయణ.ఓబన్న.రోళ్లపాడు గ్రామ రైతులు సురేంద్ర.శ్రీనివాసులు.పెద్ద దానమయ్య.గిరిబాబు.చంద్ర నాయక్ నాగరాజు.ఇమ్మనుయేలు.రాజు.నల్లన్న.ఈశ్వర్ నాయక్.తులసి నాయక్.మాంగ్య నాయక్.మహిళలు సుంకులమ్మ.ఇతర మహిళా రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు గుర్తింపు తెచ్చిన గ్రంధికి ఘననివాళి




కావలి: (శుభోదయం న్యూస్) : కావలిమాజీమున్సిపల్ చైర్మన్ గ్రంధియానాదిశెట్టిప్రథమవర్ధంతి సందర్భంగాకావలితెలుగుదేశం పార్టీకార్యాలయంలోబుధవారం కావలిశాసనసభ్యులుకావ్య క్రిష్ణారెడ్డిఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ కావలి అభివృద్ధికోసంప్రతీక్షణం




పరితపించి, తనజీవితాంతం వరకు ప్రజాసేవలోనేగడిపిన మహోన్నతవ్యక్తి గ్రంధియానాదిశెట్టిఅని ఆయనసేవలతో ఆర్యవైశ్యకుప్రత్యేకగుర్తింపులభించిందన్నారు. ఆయనకావలిఅభివృద్ధి కోసంచేసిన కృషిని కావలిప్రజలు ఎన్నడుమరువరనివ్యాఖ్యానించారు . పైకార్యక్రమంలోఆర్యవైశ్య ప్రముఖులు, కావలితెలుగుదేశం పార్టీముఖ్యనాయకులుమలిశెట్టి వెంకటేశ్వర్లు,గుత్తికొండకిషోర్ బాబు,జ్యోతిబాబురావు ,యనాదిశెట్టికిపూలమాలలువేసినివాళులు అర్పించారు.

# తాసిల్దార్ కార్యాలయమువద్ద ఆందోళనచేపట్టిన అక్కరాజువారి కండ్రికగ్రామస్తులు




బిట్రగుంట (శుభోదయం న్యూస్) : తమగ్రామానికిఆనుకునిఉన్న ఈనాం, అటవీభూములను ప్రభుత్వపెద్దలసహకారంతో కొందరు భూకబ్జాదారులు ఆక్రమించుకుని సాగుచేసేందుకు ప్రయత్నంచేస్తున్నారని,అడ్డుకొని ఇదెక్కడిన్యాయమని ప్రశ్నించిన గ్రామస్తులపైరౌడీలు, పోలీసులతో భయభ్రాంతులకుగురి చేస్తున్నారని, తక్షణంవారిని ఆ పొలాలనుండిబయటకుపంపి ఎంతోకాలంగాసాగు చేసుకుంటున్న గ్రామరైతులకున్యాయంచేయాలనిబుధవారం అక్కరాజువారికండ్రిక రైతులు,మహిళలు




బోగోలుతాసిల్దార్ కార్యాలయంఎదుటబైఠాయించి ఆందోళనచేపట్టారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూఈనాం భూములనుఆక్రమిస్తున్న కబ్జాదారులు, నకిలీరిజిస్ట్రేషన్ పత్రాలుచూపిస్తున్నారని, వందల సంవత్సరాలనుండిసాగుచేస్తున్నతమభూములకు కనీసంఅడంగల్ నమోదుకూడాలేదని, వారి భూములకుమాత్రంరిజిస్ట్రేషన్ పత్రాలు ఏవిధంగావస్తాయని ప్రశ్నించారు? పశు వులు మేపుకునేందుకువెళుతున్న మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తూ క్షుద్రపూజలు చేస్తున్నారని, మద్యంసేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనిఆరోపించారు. అనంతరం పోలీసులరంగప్రవేశం తో డిప్యూటీతాసిల్దార్ కువినతి పత్రంసమర్పించారు. పై కార్యక్రమానికిఅక్కరాజువారి కండ్రికగ్రామస్తులు,మహిళలు భారీగాతరలివచ్చారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి - ఇఓఆర్డి



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : ఇటీవల కురిసినవర్షాలకారణంగా వాతావరణంలోమార్పులుచోటు చేసుకోవడంతోసీజనల్ వ్యాధులు ప్రభలేప్రమాదంఉందని, వ్యాధులనియంత్రణపట్లప్రజలు అప్రమత్తంగాఉండాలని,బుధవారం మండలవిస్తరణాధికారి షేక్ నయూమ్ తాజ్ హసన్ చెంచులక్ష్మీపురం గ్రామప్రజలకువిజ్ఞప్తిచేశాడు. ఇటీవలకాలంలోబోగోలుమేజర్ పంచాయితి



చెంచులక్ష్మీపురంలో పలువురుచికెన్ గున్యావ్యాధి బారినపడితీవ్రఅస్వస్థతకుగురి అవుతున్నవిషయంతెలుసుకున్న ఈ ఓ ఆర్ డి స్థానికపంచాయతీ కార్యదర్శిఅబ్దుల్ జహీర్, తెలుగుదేశంపార్టీపట్టణఇన్చార్జి చిలకపాటివెంకటేశ్వర్లుతోకలిసి గ్రామంలోనిపలుప్రాంతాలను పరిశీలించిపారిశుద్యంపైఅవగాహనకలిగించారు. పారిశుద్ధ్య కార్మికులచేఅపరిశుభ్ర పరిసరాలనుశుభ్రంచేయించి, క్రిమిసంహారకమందులనుపిచికారి చేయించాడు. కార్యక్రమంలోతెలుగుదేశంనాయకుడుబోగిరిప్రభాకర్, పారిశుద్ధ్య సిబ్బందితోపాటు ఆరోగ్యసిబ్బంది గ్రామప్రజలుతదితరులువున్నారు.

# టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన గుర్రం మాల్యాద్రికి శుభాకాంక్షలు తెలిపిన అర్ధాకుల చిన్న సత్యం



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ):గౌరవనీయులు, మన కందుకూరు ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో, టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన, తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న, శ్రీ గుర్రం మాల్యాద్రి అన్నగకి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన అర్ధాకుల చిన సత్యంలింగసముద్రం.

# పెంట్రాల మొగిలిచర్ల రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం :





లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఈనెల 31వ తేదీ వరకు వరి పంట సఫల్ బీమా చేయించుకోవాలని అలాగే పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా సెనగ నువ్వులు పంటలను సాగు చేసుకోవాలని పేర్కొన్నారు ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పొగాకు పంట సాగు తగ్గించి ప్రత్యామ్నాయంగా నూనె గింజలు సాగు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయక అధికారి యు రేణుక, టి దీప మరియు వెటర్నరీ అసిస్టెంట్ సన్నీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు ఓదార్పు



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనువాస్,(శుభోదయం న్యూస్):ఆర్మీ విధులు నిర్వహిస్తూ వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారం ప్రభుత్వం తరఫున అందిస్తామని రాజ్య సైనిక సంక్షేమ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి (రిటైర్డ్) విఎస్ఎం అన్నారు. ఆయన బుధవారం విజయవాడ నుండి విజయనగరం సైనిక సంక్షేమ కార్యాలయం కు వార్షిక తనిఖీలలో భాగంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అమర జవాన్ల బాడంగి మండలం బోచ్చవానివలస వలస గ్రామనికి చెందిన సి యఫ్ ఎన్ గొట్టాపు శంకర్రావు కుటుంబన్ని, బొడ్డవలస గ్రామం చెందిన నాయక్ తేలు



దినేష్ కుటుంబాలను సైనిక సంక్షేమ సంచాలకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేతులు మీదగా వీర జవాన్ ల కుటుంబల భార్యలకు రూ.50వేలు, వారి తల్లిదండ్రులకు రూ.50 వేలు చెప్పున సాయుధ దళాల నిధుల నుండి సైనిక సంక్షేమ శాఖ తరుపున చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు సైనిక సంక్షేమ ల కొరకు వివరించారు . అలాగే ఈ సి హెచ్ ఎస్ హాస్పటల్ సదుపాయాలు , స్కూల్ ఫీజు బెనిఫిట్స్ తదితర అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారావు, మాజీ జిల్లా సైనిక సంక్షేమ అధ్యక్షులు సబ్బన సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జి రమేష్ తదితరులు పాల్గున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీ నాయన..





విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన పలువురు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయనిధి నుంచి వారికి సాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు:బొబ్బిలి పట్టణానికి చెందిన శ్రీ పిన్నింటి బ్రహ్మాజీ గారుకి రూ1,84,579/-- ?రామభద్రపురం మండలం, కొండకెంగువ గ్రామానికి చెందిన శ్రీ కత్తుల మహేష్ గారికి రూ45,000/-బొబ్బిలి మండలం, కోమటిపల్లికి చెందిన ఆవాల మోహన సాయికృష్ణ ( ఆవాల త్రినాథ) కు రూ38,629/-- ?తెర్లాం మండలం, బూరిపేట గ్రామానికి చెందిన బి. ఆర్యవర్ధన్ బొమ్మలట పాపారావు)కు రూ25,000/-

## ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న నకిలీ ఇల్లు పట్టాల వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి....

### సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్




విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. బుధవారం బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి బలిజిపేట రోడ్డు వద్ద ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి భూ కబ్జాలు. నకిలీ ఇళ్ల పట్టాలు తయారు చేస్తున్నటువంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి నకిలీ పట్టాల వ్యవహారంపై కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. ఈ నకిలీ పట్టాల వ్యవహారం పై స్థానిక పోలీస్ స్టేషన్ %టాూ% కి దర్యాప్తు చేయమని కలెక్టరేట్ నుండి ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇదే నకిలీ పట్టాల వ్యవహారంపై స్థానిక ఎమ్మార్వో కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని. ఇందిరమ్మ కాలనీలో గతంలో కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వారి ఇష్టానుసారంగా పెద్ద పెద్ద డూప్లెక్స్ ఇల్లు నిర్మించి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని సందర్భంగా గుర్తు చేశారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారం ఉండేటప్పుడు ఏదో తూతూ మంత్రంగా ఒక కమిటీని వేసి చేతులు దులుపుకున్నారని. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి భూకబ్జాలు నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి తీసుకోవాలని. ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. భూకబ్జాలపై గతంలో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఏదైతే ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురయ్యాయో అటువంటి స్థలాలపై ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని కొంతమంది భూకబ్జాదారులు అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పుకొని ఆ యొక్క ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను పక్కనపెట్టి యధాతధంగా ఇళ్ల కట్టడాలు చేపట్టారని. ప్రభుత్వం ఇచ్చిన స్థలం కంటే మరికొంత ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి డూప్లెక్స్ భవనాలను నిర్మించుకున్నారని. వాటిపై వెంటనే రెవెన్యూ యంత్రాంగంకఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. . ఇందిరమ్మ కాలనీ లో జరిగినటువంటి భూ కబ్జాలు. నకిలీ పట్టాల వ్యవహారంపై కోర్టు ను ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం శ్రీనివాస్. పట్టణ నాయకులు వై బాబ్జి. కే వెంకట సత్యనారాయణ. ఎం సింహాచలం కే రాములు పాల్గొన్నారు గమనిక:- ఇందిరమ్మ కాలనీలో కొంతమంది భూ కబ్జాదారులు తప్పుడు ఇల్లు పట్టాలను సృష్టించి కొంతమంది వ్యక్తులకు అమ్ముతున్నారు. దయచేసి ప్రజలు ఎవరు ఇలాంటి తప్పుడు పట్టాలతో ఉన్న ఇల్లును ఇళ్ల స్థలాలను కొనొద్దు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దళిత స్మశాన వాటిక రహదారిని కబ్జా చేసిన భూ బకాసురులు, తనిఖీ చేసిన వెలిగండ్ల తాసిల్దార్



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు గ్రామంలో దళితులు అయినా మాదిగ పల్లె వారికి సంబంధించిన స్మశాన వాటిక రహదారిని ఆ రహదారి ప్రక్కన ఉన్న తోట యజమాని రహదారిని కబ్జా చేసి బోర్లు వేసినారు గతంలో అనేకసార్లు తాసిల్దార్ గారికి ఆర్డీవో గారికి ప్రకాశం జిల్లా కలెక్టర్ గారికి కూడా ఫిర్యాదు చేయడం జరిగినది గత ప్రభుత్వం ఏమి పట్టించుకోకపోతే ఈ టిడిపి ప్రభుత్వ హయాంలోనైనా వారికి స్మశాన వాటికి రహదారి ఇవ్వాలని ఈరోజు ఇమ్మడి చెరువు గ్రామంలో గ్రామ సభ నిర్వహించటానికి వచ్చిన స్థానిక తాసిల్దారు గారికి ఆ రహదారి నీ పూడ్చేసిన విధానాన్ని కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జి జెపి రాజు మాదిగ వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ పల్లె పోగు యోహాను మాదిగ గ్రామస్తులు కలిసి తాసిల్దారు వారికి చూపించడం జరిగినది విషయం తెలుసుకున్న తాసిల్దార్ గారు వెంటనే గ్రామ సభకు కబ్జా చేసిన వ్యక్తిని పిలిపియమని స్థానిక విఆర్ఓ గారికి ఆపిల్ చేయడం జరిగినది ఎస్సీ మాదిగ కులస్తులకు రహదారి ఇప్పించే విధంగా సహకరిస్తానని ఎమ్మార్వో గారు హామీ ఇవ్వడం జరిగినది వారికి ఆ గ్రామస్తులందరూ రుణపడి ఉంటామని అన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి అంశాలపై శిక్షణ తరగతులు!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- ప్రభుత్వ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య సంరక్షణ పిల్లల సంరక్షణ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. టంగుటూరు ఎంపీడీవో ఐ సి ఇంచార్జ్ ఎల్ బ్రహ్మయ్య( ఏవో) సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు డివిజన్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు టి ఓ టి లు అగ్రికల్చరల్ అసిస్టెంట్లు వీఆర్వోలు సర్వేయర్లు కరెంటు లైన్మెన్లు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సురారెడ్డి పాలెంలో జరిగిన రెవెన్యూ సదస్సు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని సారెడ్డిపాలెం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి టంగుటూరు మండల స్పెషల్ ఆఫీసర్ నోడల్ అధికారి(డిడి) లక్ష్మానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల తాసిల్దారు జి ఆంజనేయులు మండల సర్వేయర్ నందయ్య ఆర్ ఐ హనుమంతరావు ఎండోమెంట్ అధికారులు విలేజ్ సర్వేర్లు మంజుల దుర్గ భవాని సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సురా రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ మొలకలపల్లి కోటేశ్వరరావు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సమస్యలతో కూడిన అర్జీలను సంబంధిత అధికారులు స్వీకరించడం జరిగింది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పంచామృత అభిషేకాలు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము నందు ఈ ధనుర్మాసములో లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రతిరోజు ఉదయం 7:30ని లకు పంచామృత అభిషేకము జరుగును. కావున స్వామివారు ఇల వేల్పు అయినటువంటి, ఇంటి దైవమైనటువంటి ,ఇష్టదైవమైనటువంటి, భక్తులందరూ యావన్మంది విచ్చేసి ఈ యొక్క ధనుర్మాసంలో స్వామివారి యొక్క దివ్య మంగళస్వరూపానికి మీ స్వహస్తములచే అభిషేకం జరిపించి స్వామి వారి యొక్క దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి ఆ స్వామివారి యొక్క కృపకు పాత్రులు కావలసినదిగా మనవి చేస్తూ కమిటీ వారు కోరడమైనది.

## జగనన్న జన్మదినం ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహిద్దాం

### వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): డిసెంబర్ 21 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల %శ్రీ%నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ప్రజలందరికీ సంక్షేమాన్ని అందించిన సంక్షేమ ప్రధా త మన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లో సుమారు 4,000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమము రక్తదాన శిబిరము అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రారెడ్డి, సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి మున్సిపల్ వైస్




చైర్మన్ పులి శాంతి, హెచ్ ఎం పాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసన్ రెడ్డి వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, హెచ్. యం పాడు సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,మాజీ చైర్మన్ జయరాం రెడ్డి, మాజీ చైర్మన్ సొరసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, మారెళ్ళ సర్పంచి వెంకటరావు ,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి, మైనార్టీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ షేక్ చాంద్బాషా, పులి వెంకటేశ్వర రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి,మహిళా నాయకులు తమ్మినేని సుజాతశ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు,మున్సిపల్ కోఆప్షన్ చింతం శీను,కౌన్సిలర్ దేవరాజు,బాలాజీ,పవన్ కృష్ణారెడ్డి,గురు ప్రసాద్, తాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి, మండల కో ఆప్షన్ రహీం, వాకమల్లు రాజశేఖర్ రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,మితికల గురవయ్య, గౌస్ బాషా,డాక్టర్ రసూల్,కృష్ణారెడ్డి,కౌన్సిలర్ పులి శీను,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యులు

## ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వైద్య సేవలు అందించాలి

### ఎం బీమా నాయక్,టి కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం పామూరు మండల పరిధిలోని ఆర్.ఎం.పి వైద్యులతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులు ప్రభుత్వ నిబంధనలను



అనుసరించి రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. పరిధిలు దాటి గర్భిణీలకు అబార్షన్లు, ఆపరేషన్లు లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఆటువంటి ఆర్ఎంపి వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ముఖ్యంగా మెడికల్ షాపుల నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉన్నవారికి మాత్రమే ఔషధాలు విక్రయించాలని సూచించారు. మీ పరిధిలు దాటి చట్ట వ్యతిరేకమైన వైద్య కార్యకలాపాలు నిర్వహించి ఇబ్బందులు తెచ్చుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండలంలోని పలువురు ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## ఆ గిరిజన కాలనీలో మొట్టమొదటి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థి !



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77వ సంవత్సరము జరుగుచున్న చరిత్రలో సింగరాయకొండ మండలం, శానంపూడి గిరిజన కాలనీ చెందిన మానికల నరసింహం మొట్టమొదటిగా పదవ తరగతి పాస్ అయ్యి, మధ్యలోనే బడి మానివేస్తున్న గిరిజన చిన్నారులకు ఆదర్శంగా నిలిచాడు. ఈ నేపథ్యంలో శానంపూడి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి తొట్టెంపూడి సుబ్బానాయుడు తన తాతయ్య అయిన తొట్టెంపూడి అంకయ్య వర్ధంతి సందర్భంగా మానికల నరసింహం యొక్క విద్యను ప్రోత్సహించుటకు సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర చేతుల మీదుగా 5000 రూపాయల నగదును బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఎన్ని విద్యా అవకాశాలు కల్పించినను వాటిని అందుకోవటంలో వెనకబడిఉన్నారని,భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్లు మరియు బ్యాక్ లాగ్ పోస్టులను వినియోగించుకొని సామాజికంగా ఆర్థికంగా ముందుకు పోవాలన్నారు. కష్టపడి బాగా చదివి ఉన్నత స్థాయికి పోయి, మధ్యలో బడి మానివేస్తున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని నరసింహాకు చెప్పారు. హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానికల నరసింహం యొక్క తండ్రి కృష్ణ ఇటీవలే మరణించిననూ పట్టు విడవకుండా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారని, తల్లి కష్టార్జితం మీద చదువుచున్న ఈ గిరిజన పుత్రునికి, అడిగిన వెంటనే విద్యాపరమైన సహకారం అందించుటకు ముందుకు వచ్చిన దాత సుబ్బా నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## : ఎంఈఓ మాటకు లేక్కలేదు!..

## మమ అనిపించిన అత్యవసర సమావేశం

### నామమాత్రంగా హాజరు

### అన్నీ ఉన్నాయని చెప్తోన్నా అధికారులు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్)సింగరాయకొండ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఎంఈఓ శ్రీనివాసులను లెక్కచేయడం లేదు. స్వయంగా ఆయన తెలియ పరిచిన అత్యవసర సమావేశానికి నామమాత్రంగా బంటులను పంపారు. పత్రికలో పొందుపరిచిన పలు ప్రధాన అంశాలను పరిగణలోకి తీసుకొని ఎంఈఓ శ్రీనివాసులు బుధవారం సింగరాయకొండ ప్రైవేట్ పాఠశాలల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. యాజమాన్యాలు ఈ కార్యక్రమానికి ఒకరిద్దరూ మినహా కరస్పాండెడ్స్ లేక ప్రిన్సిపాల్స్ హాజరుకాకుండా వారి కింద పని చేసే వ్యక్తులను ఎంఈఓ కార్యాలయానికి పంపడం చర్చ నియాంసంగా మారింది. దండించి చర్యలు తీసుకోవలసిన ఎంఈఓ ప్రైవేటు యాజమాన్యాల వింత చేష్టలను ప్రోత్సహించడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలకు పూర్తి అనుమతులు ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ ఆధికారి పిలుపును నిరాకరించి, నిర్లక్ష్యం చేసి హాజరు కావుపోవడంపై ఎంఈఓ మాట లెక్కలేనట్లు కనబడుతోంది. దీనిని ఖండించవలసిన అధికారి నిర్లక్ష్యం హాస్యాస్పదంగా మారింది. 2024 విద్యా సంవత్సరం మొదలైన నాటి నుండి నేటి వరకు తనిఖీలు చేసిన దాఖలాలు శూన్యం. మండల విద్యా వ్యవస్థ ఏదైనా పత్రిక కానీ మీడియా ఛానల్ కానీ వాస్తవికను ప్రచురింపు చేస్తే మాత్రమే నిద్ర లేస్తుంది. సింగరాయకొండలో ప్రైవేటు విద్యాసంస్థలు అనుమతులు ఉన్న స్కూలు ఎన్ని? ఆయా సంస్థలకు ప్రభుత్వ అనుమతులతో తిరుగుతున్న బస్సులు సంఖ్య ఎంత? మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య ఎంత? సింగరాయకొండ నుండి ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాలకు బస్సులలో రవాణా చేసే సంఖ్య ఎంత? ఆయా సంస్థలకు ఉన్న బస్సులకు అనుమతులు ఉన్నాయా? బస్సులు నడిపే డ్రైవర్లకు లైసెన్సులు సరి చూశారా? స్కూల్ విద్యార్థులు వెళ్లే బస్సులు నడిపే వేగం పరిధి దాటుతోంది అధికారులు ఈ అంశాన్ని అంచనా వేశారా? ఒక్కొక్క విద్యాలయం ఒక బస్సుకి రెండు ట్రిప్పులు కేటాయిస్తుంది దీనిపై అధికారులు వివరణ అడిగారా? ఇదంతా లేకుండా పత్రికలో వార్త ప్రచురింప చేస్తే నామమాత్రంగా కనీసం ప్రిన్సిపాల్ కూడా రాకుండా కిందిస్థాయి ఉద్యోగులతో ఫోటో తీయించి పంపుతున్న ఎంఈఓ ఏం విచారణ చేశారు? పత్రిక పొందుపరిచిన అంశాలు ఏంటి మీరు తీసుకున్న వివరణ ఏంటి పత్రికకు మీరు చెప్పిన సమాధానం ఏంటి? సింగరాయకొండ మరియు మండలంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఇప్పటికైనా పిలిపించి ఆయా పాఠశాలలకు ఉన్న బస్సులు రవాణా చేసే విద్యార్థుల సంఖ్య తెలుపగలరని కోరుతున్నాము.

## పలుచోట్ల పొగాకు సాగు పరిశీలన!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- తండ్రి వేల ఉన్న అధికారి ఏ శ్రీనివాసరావు జరుగుమల్లి కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో పొగాకు సాగు పరిశీలన సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా జరుగుమల్లి చింతలపాలెం చిరుకూరపాడు కమ్మవారిపాలెం కట్టుబడిపాలెం వావిలేటిపాడు ప్రాంతాల్లో బుధవారం పర్యటించడం జరిగింది. సాగులో ఉన్న పొగాకు పంట పొలాలను ఆయన సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. వాటిల్లో ప్రధానంగా కొన్ని ప్రాంతాలలో ఆకు పచ్చ పురుగు శనగ పచ్చ పురుగు బొబ్బ తెగులు ఆశించడాన్నీ గమనించామన్నారు. వాటి నివారణకు రైతులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా పొగాకు తోటల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి జి ఉపేంద్ర పొగాకు బోర్డు సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొనడం జరిగింది.

## నర్సాపురం గ్రామంలో పాడి పశువుల అపహరణ

వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సోమవారం రోజు రాత్రి సమయంలో కావటి రాజలింగం వ్యవసాయ బావి వద్దగల పశువుల కొట్టంలో గల ఒక ఆవు, ఒక గేదే, రెండు దూడేలు తన స్వంత వ్యవసాయ బావి వద్ద రాత్రి సమయంలో పశువుల కొట్టంలో కట్టి వేసి ఉంచిన పశువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని అనుమానంతో ఈరోజు వలిగొండ పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసినందున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి

### జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్షలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపివ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులు ఉదయం 5 గంటల నుంచి కార్యాలయం ముందు నిరసన దీక్ష కు దిగడం జరిగింది. దీనికి ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, బి.ఆర్.ఎస్. అనుబంధ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మురళీధర్ రావు దీక్ష ను ప్రారంభించారు. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిసంవత్సరం గడుస్తున్నా ఆ హామీల ఊసే లేదని అన్నారు. 2వ పి.ఆర్.సి. ప్రకారం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి.కానీ అది



అమలు చేయడం లేదన్నారు. అది అమలు చేసేవరకు కనీసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని పారిశుధ్య కార్మికులకు ఇస్తున్నట్లు నెలకు 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 11వపి.ఆర్.సి.ప్రకారం కేటగిరీల ఆధారంగా నెలకు 19వేల రూపాయల నుండి 30, 040 రూపాయల వరకు వేతనం నిర్ణయించారని అన్నారు. అదికూడా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది కూడా కార్మికులకు అందని ద్రాక్షగా మిగిలిందని అన్నారు. కార్మికులకు సంవత్సరానికి 15 సెలవులు ఇవ్వాల్సి ఉండగా అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు.దీంతోపాటు కార్మికులకు రక్షణ పరికరాలు కానీ, చీపుర్లు,బెల్లం తదితరవి ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని అన్నారు.ఇన్ని రకాల సమస్యలు ఉన్నప్పటికీ కార్మికులు తమ జీవితాలను పణంగా పెట్టీ ప్రజలకు సేవ చేస్తున్నారనీ అన్నారు.ఇలాంటి వారికి వేతనాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు,అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే గౌరవ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు అసెంబ్లీలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై మాట్లాడడం జరిగిందని అందుకు తనకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదే చొరవతో వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కార్మికులకు వెన్నంటి ఉండాలని కోరారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు.అనంతరం రామగుండం ఇన్చార్జి కమీషనర్ అరుణ శ్రీ గారికి వినతి పత్రంఅందజేయడం జరిగింది. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.ఈకార్యక్రమంలోవి.నాగమణి,కిషన్ నాయక్, రాదా, కృష్ణ,రాజమల్లు,శేకర్, సంతోష్,శోబన్,సారయ్య,స్వరూప,సునీత,శారద, రాణి,అంజయ్య,రూప,పద్మ,లత, రాజేందర్,మల్లమ్మ,రవి, చెంద్రయ్య,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షున్ని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయమును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సందర్శించడం జరిగింది.వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు రెబ్బ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బల్గూరి వెంకట్ రెడ్డి,కార్యదర్శి దేశపాక కృష్ణస్వామి కోశాధికారి మార్క భగవంత గౌడ్, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు బొడిగే సుదర్శన్, నీలం నరేందర్, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఘటనకు కారణమైన వారిపై చర్యలుతీసుకోవాలి : ఏ ఐ ఎస్ ఎఫ్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతూకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని, ఘటనకు కారణమైన వారిపై నిజ నిర్ధారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా విద్యాధికారితో ఫోన్ లో మాట్లాడితే ఘటన సంబంధించి ఆదర్శ పాఠశాల డైరెక్టర్ కి పంపించమని చెప్పారని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంక్షేమ హాస్టళ్లపై ఆదర్శ పాఠశాలలపై మరియు గురుకుల పాఠశాలలపై నిరంతరం జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి చరణ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్టు మరియు రిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. బి. మహేష్ గారి సమాచారం ప్రకారం, ఎల్లారెడ్డి మండల కేంద్రంలో డిసెంబర్ 16న మహమ్మద్ ఫరూక్ అహ్మద్ తన ఇంటి ముందు ఉన్న గోదాం నుంచి సుమారు రూ. 50,000 విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు దొంగలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ఫరూక్ అహ్మద్ గోదాం నుంచి వస్తువులు దొంగతనానికి పాల్పడిన నిందితుడు నాగరాజు అని నిర్ధారించారు. అతన్ని అరెస్టు చేసి, విచారణ పూర్తయ్యాక ఎల్లారెడ్డి కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించారు.విచారణలో, నాగరాజు గత నెలలో ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ భవన్లో మహమ్మద్ అబ్దుల్ ఘనీకి చెందిన బిర్యానీ సెంటర్ షట్టర్ సహా ఇతర దుకాణాల షట్టర్లను లేపి దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి దొంగతనానికి పాల్పడిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు ఘనంగా సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు.కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి ఎల్లారెడ్డి గ్రంథాలయానికి వచ్చిన సందర్భంగా వారికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పిఎసిఎస్ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు లింగం, ముజీబ్ ,సీనియర్ నాయకులు రఫిక్, మాజీ జెడ్పిటిసి గాయాజుద్దీన్ ,మహేష్ మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల వద్ద ప్రమాద నివారణ చర్యలపై అవగాహన సదస్సు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండల్ సదాశివ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మోడల్ స్కూల్ ఎదుట నేషనల్ హైవే అధికారులు. స్థానిక సీఐ సంతోష్ కుమార్ఎస్సై రంజిత్ నేషనల్ హైవే జంక్షన్ వద్ద ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీలక పాత్రలలో సీసీటీవీ మానిటర్గా ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు మలుపులు. కళాశాలలో పాఠశాలలో వద్ద హెచ్చరిక బోర్డులు సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు యు రాములన్న స్థూపాన్ని కూల కొట్టడాన్ని నిరసిస్తూ ధర్నా

### రామగుండం మున్సిపల్ అధికారులు రాములన్న స్తూపానికి స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వాలి

### కె రాజన్న జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): గత నాలుగు రోజుల క్రితం రామగుండం మున్సిపల్ అధికారులు మెడికల్ కాలేజ్ రోడ్డు వెడల్ లో భాగంగా అమరుడు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు యు రాములు స్మారక స్థూపాన్ని తొలగించడం జరిగింది. తొలగించిన రాములు స్తూపానికి స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కమిషనర్ గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న మాట్లాడుతూ.. కార్మిక నాయకుడు విప్లవ ట్రేడ్ యూనియన్ %×ఖీుఖ% రాష్ట్ర కార్యదర్శి యు రాములు మార్చి.14-2004. సంవత్సరములో హత్య చేయబడ్డాడని, అతని జ్ఞాపకార్థం స్మారక చిహ్నంగా గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ప్రజలు, కార్మికులు స్వచ్ఛందంగా విరాళాలతో స్తూపాన్ని నిర్మాణం చేసుకొని, గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా మార్చి 14వ. తేదీన కార్మికులు ప్రజలు తమ నాయకుడి సేవలు కొని యాడుతూ నివాళులు అర్పిస్తూ వర్ధంతి సభను జరుపుకుంటున్నామని తెలియజేశారు.ఈ స్మారక స్థూపాన్ని గోదావరిఖని మెడికల్ కాలేజ్ రోడ్ల వెడల్పు కోసం మున్సిపల్ అధికారులు యు రాములు స్థూపాన్ని తొలగించడం కార్మికుల, ప్రజలమనోభావాలనుదెబ్బతీశాయని అధికారులు అతి ఉత్సాహంతో ఎలాంటి సమాచారం లేకుండా



తెల్లవారుజామున స్థూపాన్ని కూల్చడాన్ని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.మేము కానీ, మా పార్టీ కానీ, మా యూనియన్ కానీ. అభివృద్ధికి, విస్తరణకు, వ్యతిరేకం కాదని అయినను కార్మికుల తమ ప్రియతమ నాయకుడుగా యు రాములు స్థూపాన్ని విస్తరణలో భాగంగానేప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించి నిర్మించి మాకు ఇవ్వగలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న స్తూపంకు కొంత దూరం జరిపి కట్టడం, లేదాఅంబేద్కర్ భవన నిర్మాణ స్థలం. పక్కన కానీఆర్ జీవన్ జిఎం కార్యాలయం ప్రక్కన కానీ బస్సు డిపో పక్కన ఎక్కడైనా ఒకచోట స్థలం కేటాయించి స్తూప నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యూ నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్ ,చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య, ఎం దుర్గయ్య, ఆర్ రాయమల్లు, సమ్మెట తిరుపతి, ఎం కుమార్, అజయ్, వి మల్లేష్, శ్రీనివాస్ ,ఎం కొమరయ్య, జి వెంకన్న, రాజ కొమురయ్య, ఐ సాంబయ్య,కుమార్, సమ్మయ్య, సదానందం, సతీష్.లతో పాటు 100మంది పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) దేశ ప్రతిష్టను దెబ్బతినేలా అదాని ఆర్థిక అవకతవకలు మరియు మణిపూర్ లో వరుసగా జరిగిన అల్లర్లు విద్వాంసాలపై మోడీ ప్రభుత్వం



ఇప్పటివరకు అక్కడికి వెళ్లకపోవడం పై ఏఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొని మోడీ అదానీ దోస్తీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందుకు అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ డిమాండ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్(శుభోదయం న్యూస్) అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు యావత్ దళితులను దళితులను కించపరిచేలా ఉన్నాయి.25 శాతం ఉన్న దళితులకు హక్కులు అందడం లేదు రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది వన్ నేషన్- వన్ ఎలక్షన్ బిల్లును తీసుకొచ్చిరాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తెచ్చుకునేలా బిజెపి వ్యవహరిస్తుంది.రెండు రోజుల క్రితం రాజ్యాంగం పై జరిగిన చర్చల్లో రాజ్యాంగంపై మాకు నమ్మకం ఉంది, రాజ్యాంగం మాకు అన్ని ఇచ్చిందని చెప్పిన బిజెపి ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు తెరలేపింది. అంబేద్కర్ ను కించపరిచేలాగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దేశప్రజలందరూగమనిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉన్న దళితులంతా ఏకమై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందించాలి. అంబేద్కర్ అంటే ఎంత చిన్నచూపు ఉందో అమిత్ షా వ్యాఖ్యలతోనే అర్థమవుతుంది. అంబేద్కర్ చూపించిన మార్గంలో అందరం నడవాలి.

## అన్నసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ షూ (బూట్లు) సాక్స్ వితరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి గత రెండు వారాల క్రితం ఆ గ్రామంలోని గ్రామస్తుల కోరిక మేరకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళడం జరిగింది. ఎంఈఓ, హెచ్ఎం మాట్లాడుతూ స్కూల్లో మొత్తం 67 మంది విద్యార్థులు ఉన్నారు. వాళ్ళకి షూ (బూట్లు) కావాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్కూల్లో ఉన్న విద్యార్థులు అందరికీ షూ (బూట్లు) కొనిస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి బుధవారం రోజున గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు అన్నాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పిల్లలందరికీ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో షూ (బూట్లు) మరియు సాక్సులు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ పెద్దలు , యువకులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు ధ్యవాదములు తెలియజేశారు.ఈ సంధ్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనరాయణ మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని, తెలియజేస్తూ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని తెలియజేయడం జరిగింది.ఆయనతో పాటు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షుడు కిరణ్, మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, అశోక్ రెడ్డి, కాశీరామ్, గ్రామ యూత్ అధ్యక్షులు మహ్మద్ నజీర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ గౌడ్, ఉపాధ్యక్షులు మహేష్, భీమయ్య, కాశీరామ్ , మల్లయ్య, వెంకటరమణ, బలరాం, హైమద్ పాష, రజాక్, కాసిం, హైమద్, జమల్, జానీయా, కాసిం, గౌస్, సాయగౌడ్, రాజశేఖర్, గణేష్, వడ్ల రమణ, బుడిగేల రవీందర్, రాజిరెడ్డి, మొగులగౌడ్, చెన్నపు మహేందర్, రాజులు, గంగి రవి, గంగారాం, సతీష్, నిరంజన్ రెడ్డి, కిషన్, కమ్మరి సాయిలు, అరుణ్ రెడ్డి, అకలంకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్ ):మతిస్థిమితం లేక ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం..సంగారెడ్డి జిల్లా బిలాల్ పూర్ గ్రామానికి చెందిన బలుపాటి ఆనంద్ (33) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.గత కొన్నిరోజులుగా మతిస్థిమితం కోల్పోయాడు.ఈనెల 15న ఇంట్లో నుండి బయటకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు.బుధవారం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున చెట్టుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఉండటాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు.పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆనవాళ్లను ఆధారంగా మృతి చెందింనది ఆనంద్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు.మృతుడి అన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు

# ఏడుపాయలలో పలు టెండర్లు



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో కొబ్బరి కాయలుకు1.కోటి 11.లక్షల 20వేలు %ళి 1,11,20000 రి% కు డి. లింగోజి మెదక్ హక్కు పొంది ఉన్నారు,పూజ సామాగ్రి 17లక్షలకు %ళి 17.00000 రి%



బి.నర్సింలు గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు. మరియు ఒడిబియ్యం 1.కోటి 09. లక్షల 50 వేలకు %ళి1,09,50,000 రి% కు పి. జీవన్ రెడ్డి నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు.తలనీలాలు 8లక్షల 30వేలు %ళి 8,30,000 రి% కు దుర్గారావు ఖమ్మం గారు హక్కు పొంది ఉన్నారని ఆలయ కార్యనిర్వహణా అధికారి చంద్రశేఖర్ తెలిపారు.ఈ టెండర్లకు దేవాదాయ శాఖ నుండి స్పెషల్ ఆఫీసర్ కె.సుధాకర్ రెడ్డి సహాయ కమిషనర్ గారు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,పోలీస్ సిబ్బంది టెండర్ దారులు పాల్గొన్నారు.

## నేషనల్ ఫెస్టివల్ లో పాల్గొనే విద్యార్థులకు తపస్ ఆర్థిక సాయం




పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి (శుభోదయం న్యూస్): మధ్యప్రదేశ్ లోని బోపాల్ లో జరగనున్న నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ప్రోగ్రాం కు హాజరవుతున్న పాపన్నపేట విద్యార్థులకు విద్యావేత్త మామిడి సుధాకర్ రెడ్డి తమవంతు సహాయంగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ చెక్కును తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం పాపన్నపేట మండల శాఖ అధ్యక్షుడు మంగ నర్సింలు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ కు బుధవారం అందజేశారు. ఈనెల 21, 22 తేదీలలో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ తరపున పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రసాద్ రెడ్డి,వడ్ల ప్రవీణ్, ఉపాధ్యాయులు అంజాగౌడ్ ,ప్రవీణ్ ,కృష్ణ కాంత్ , ఇందిర, కవిత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి ఎంపిక




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్. ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపిక కావడం గర్వంగా ఉందని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 25-2024 నుండి జనవరి 05-2025 వరకు పంజాబ్ లో జరిగే పోటీలకు హాజరు అవుతున్నారని ఈ ఘనత సాధించడానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా. క్రీడా రంగాలలో స్ఫూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్ అధ్యాపకులు. విద్యార్థులు అతని విజయవంతమైన ప్రదర్శన కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మైనార్టీ గురుకుల విద్యార్థులను అభినందించిన కామారెడ్డి కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- అదిలాబాద్ జిల్లాలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో కామారెడ్డి జిల్లాకు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి తీసుకువచ్చిన విద్యార్థులను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆయన ఛాంబర్ లో అభినందించారు. సైన్స్ ఉత్సవాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాహుల్, రెహమాన్, ముఖేష్ లను సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, డిఈఓ రాజు,ఆర్ఎల్ సి కిరణ్ గౌడ్, ప్రిన్సిపాల్ పి.వెంకట్ రాములు, పాఠశాల సమన్వయకర్త రాయ్ గోపాల్ గైడ్, టీచర్ మల్లేష్, ఎ. లింగం, వార్డెన్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.


## సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈరోజు, సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ సిఎస్ సి ) సహకారంతో చొరవ తీసుకొని, సిబిఐటి విద్యార్థులు మరియు




అధ్యాపకులకు 'ప్రాజెక్ట్ ప్రొటెక్ట్ (సహకారం, విద్య మరియు శిక్షణ ద్వారా ఆన్‌లైన్‌లో నివారణ ప్రమాదాలు)' అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా సైబర్ బెదిరింపులను అర్థం



చేసుకోవడానికి సహాయపడింది మరియు తమను తాము రక్షించుకోవడానికి కావలిసిన సమాచారం ఇచ్చారు.కళాశాల ఆవరణలో నార్సింగి పోలీసు సిబ్బంది, వాలంటీర్లు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ చొరవ సైబర్ మోసం, ఫిషింగ్, సోషల్ ఇంజనీరింగ్ దాడులు మరియు ఆర్థిక మోసాలను గుర్తించడం మరియు నిరోధించడంలో ఆచరణాత్మక చిట్కాలను అందించారు. సైబర్ నేరాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి 1930 హెల్ప్‌లైన్ నంబర్ గురుంచి వివరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను ఉపయోగించాలని విద్యార్థి వ్యవహారాల డైరెక్టర్ ప్రొఫెసర్ బి. లింగా రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి మరియు ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం ఇంచార్జి ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రజాసంబంధాల అధికారి డా.జి.ఎన్.ఆర్. ప్రసాద్, మరియు రాధాకృష్ణప్రసాద్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ....



దోమ, మండల రిపోర్టర్ విజయ్ (శుభోదయం న్యూస్):పరిగి నియోజకవర్గం, దోమ మండలం,మోత్కూర్ గ్రామంలో దోమ లక్ష్మీ,దోమ శ్రీనివాస్ కూతురైన సహస్ర మొదటి జన్మదిన వేడుకకి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మా ఈ కార్యక్రమంలో లింగయ్య,దోమ నర్సింలు,మహేష్,వెంకట్రాములు, యాదగిరి,వెంకటేష్,శ్రీను,సారంగి, నర్సింలు,యాదయ్య,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) డిసెంబర్-18: బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని. విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని. రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ నిర్వహించాలని. ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని. 8. 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి. జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్ డి.వేణ





ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) డిసెంబర్ -18:బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లు విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ. సిపిఆర్ ప్రక్రియ పై ప్రతి ఉద్యోగి అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలోఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తు న్నారని. యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని. ఆకస్మిక గుండెపోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని అన్నారు.సిపిఆర్ చేసే విధానం దానివల్ల కలిగే




ప్రయోజనాలను వివరిస్తూ. ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన కల్పిస్తున్నారని. ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని. సిపిఆర్ చేసి ఒక మనిషిని కాపాడడం వల్ల వారి కుటుంబానికి సైతం మేలు చేసిన వారవుతామని తెలిపారు.సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో విపులంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్ పెక్టర్ బబ్లూ విశ్వాస్ వివరించారు. దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. అపస్మారక దశలో ఉన్న వ్యక్తిని ముందుగా సమతులంగా ఉన్న నేలపై వెల్లకిలా పడుకో బెట్టాలని, తర్వాత ఆ వ్యక్తి గడ్డాన్ని కొద్దిగా ఎత్తి పట్టుకోవాలని. దీనివల్ల శ్వాసక్రియ సాఫీగా సాగే వీలుందని, ఆ పై తల దగ్గరబెట్టి ఊపిరి తీసుకుంటున్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలని. ఊపిరి తీసు కోవడం లేదని తెలిసిన తర్వాత ముక్కు రెండు రంధ్రాలను మూసివేసి నోట్లో నోరు ఉంచి గాలి ఊదాలనీ. ప్రాణం ఉన్నట్లు కదలిక కానీ. ఊపిరి తీసుకోవడం లేని సందర్భంలో ఛాతీపై ఒత్తిడి కలిగించేందుకు సిద్ధం కావాలని. ఛాతీ ఎముక క్రిందుగా మధ్యలో రెండు చేతులను ఉంచి క్రిందికి నొక్కడం, పైకి వదలడం చేయాలనీ. ఒకవైపు సి.పి.ఆర్. చేస్తూనే మరో ప్రక్క అంబులెన్స్ వాహనం తెప్పించాలని, సి.పి.ఆర్. లో చేతితో కంప్రెషన్ మొదలు పెట్టిన తర్వాత 100 నుండి 120 వరకు ప్రతి నిమిషానికి చేయాలనీ, ఇలా అంబులెన్స్ వచ్చే వరకు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ కర్మాగారంలో ప్రమాదం ఒకరి మృతి



యాడికి డిసెంబర్ 18 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్):మండలంలోని బోయరెడ్డిపల్లి వద్ద ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ ( గతంలో పెన్నా ప్రస్తుతం అంబుజా సిమెంట్ ) కర్మాగారంలో బుధవారం సాయంత్రం 7:30 సమయంలో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా పలువురికి గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలపడం జరిగింది. క్రిష్టిపాడు గ్రామానికి చెందిన శివ కేశవ (28) ప్రమాదంలో స్పాట్ డెత్ కావడం జరిగింది. యాజమాన్యం వారు తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లేతరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పలువురు ప్రజలు అభిప్రాయపడ్డారు. గాయాలైన వారిని తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. యాడికి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంతరిక్ష పరిశోధనల్లో అమెరికాను అధిగమించిన చైనా




హైదరాబాద్ : అంతరిక్ష పరిశోధనల్లో అమెరికాను చైనా అధిగమించింది. తాజాగా డ్రాగన్ వ్యోమగాములు కై షూఝె, సాంగ్ లింగ్‌డాంగ్‌లు 9 గంటలపాటు సుదీర్ఘంగా స్పేస్ వాక్ చేసి చరిత్ర సృష్టించారు. వీరు షెంఝూ-19 అనే అంతరిక్ష నౌకా బృందంలో సభ్యులు. వీరు చైనాలో తయారు చేసిన ఫెయిటియాన్ రెండోతరం స్పేస్ సూట్లను ధరించారు. ఈ విషయాన్ని చైనా మ్యాన్‌డు స్పేస్ ఏజెన్సీ (సీఎంఎస్ఏ) వెల్లడించింది. చైనాకు చెందిన తియాంగాంగ్ స్పేస్ సెంటర్ రోబోటిక్ కెమెరా దీనిని చిత్రీకరించి బీజింగ్ ఏరోస్పేస్ కంట్రోల్ సెంటర్‌కు పంపింది. సాంగ్ లింగ్‌డాంగ్ మాజీ ఫైటర్ పైలట్. చైనాలో 1990ల తర్వాత పుట్టిన వారిలో స్పేస్ వాక్ చేసిన తొలి వ్యక్తిగా నిలిచారు. కై షూఝెకు అంతరిక్షంలో నడవడం ఇది రెండోసారి. 2022 నవంబర్‌లో 5.5 గంటలు ఈ ఫీట్‌ను చేశారు. వీరిద్దరూ అక్టోబర్ చివర్లో తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. ఏప్రిల్ 2025 వరకు అక్కడే ఉండొచ్చు. చైనా వ్యోమగాములు తొలిసారి 2008లో 20 నిమిషాలపాటు స్పేస్‌వాక్ చేశారు. గతంలో చైనాకు చెందిన షెంఝూ-18 మిషన్‌లో యె గాంగ్‌ఫూ, లిగువాంగ్‌సులు 8.23 గంటలు స్పేస్ వాక్ చేశారు. ఇప్పుడు దానిని కూడా అధిగమించారు. 2001 మార్చి 12 తేదీన అమెరికా వ్యోమగాములు జేమ్స్ వూస్, సుసాన్ హెల్మ్స్‌లు 8.56 గంటలు స్పేస్ వాక్ చేయగా.. తాజాగా దీనిని చైనా వ్యోమగాములు అధిగమించారు. నాడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం మిషన్‌లో భాగంగా వీరు స్పేస్ షటిల్ డిస్కవరీ బయట దీనిని నిర్వహించారు.

## జమిలిపై జెపిసి కమిటీలో ప్రియాంక గాంధీకి చోటు



న్యూఢిల్లీ : ఒకే దేశం, ఒకే ఎన్నికపై నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)లో ప్రియాంక గాంధీకి చోటు దక్కినట్లు సంబంధిత వర్గాలు బుధవారం ప్ర కటించాయి. ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ నేతలు మనీష్ తివారి, రణదీప్ సుర్జేవాలా, జార?ండ్ కాంగ్రెస్ ఎంపి సుఖ్‌దేవ్ భగత్‌లతో పాటు నాలుగో సభ్యురాలిగా ప్రియాంక గాంధీ పేర్లను ప్రతిపాదించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తఅణమూల్ కాంగ్రెస్ కూడా పలువురి పేర్లు ప్రతిపాదించింది. టిఎంసి నుండి సాకేత్ గోఖలే, కల్యాణ్ బెనర్జీలు ఉన్నారు. ఈ బిల్లులు రాజ్యాంగ విరుద్ధమని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ మీడియాతో అన్నారు. ఇది మన దేశ సమాఖ్య వాదానికి విరుద్ధం. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి లేదా పార్లమెంటుకు లోబడి ఉండవని టిఎంసి నేత కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. ఈ బిల్లులు రాష్ట్రాల అసెంబ్లీల స్వయంప్రతిపత్తిని తొలగిస్తాయని మండిపడ్డారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదని, ఓ జెంటిల్‌మెన్ కలను, కోరికను నెరవేర్చడమేనని పరోక్షంగా ప్రధాని మోడీపై నిప్పులు చెరిగారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, అలాగే లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతి పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రవేశపెట్ట డాన్ని వ్యతిరేకిస్తూ ఓటింగ్ కోరాయి. ఈ ఓటింగ్‌లో 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పిం చడానికి మద్దతు ఇచ్చారు. దీనికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 198 మంది సభ్యులు బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో, వివాదాస్పద బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నిబంధనల మేరకు తీర్మానం తీసుకురా నున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు.

## వాటిని మాత్రం కూల్చక తప్పదు



తెలంగాణ : హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదు అని అయితే ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదు అని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. బుధవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ హైడ్రా కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. అనుమతి లేకుండా కట్టిన నివాస గఅహాలు జూలై 2024 కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే హైడ్రా కూల్చబోదు అని తెలిపారు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదు అని స్పష్టం చేశారు. గతంలో అనుమతులు ఇచ్చి తరువాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమ కట్టడాలు అవుతాయని, ఆ అనుమతులు రద్దయిన నిర్మాణాలు జరుగుతుంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణిస్తామని రంగనాథ్ వివరించారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న భూ కబ్జాదారుల చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ఇప్పటికే 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టామన్నారు. 12 చెరువులలో పునరుద్ధరణకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతామని ప్రకటించారు. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళుతోందన్నారు. లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని తెలిపారు. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వ దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హైడ్రాపై నమ్మకంతో ఫిర్యాదులు చేస్తున్నారనీ, 5000 పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించిందని వెల్లడించారు. ఇంకా పలు ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించిన తరువాత చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రంగనాథ్ ప్రకటించారు.

## సీనియర్ సిటిజన్స్ కోసం సంజీవని యోజన స్కీమ్



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల దృష్ట్యా ఆప్ కన్వీనర్ ఢిల్లీవాసులపై హామీల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో సీనియర్ సిటిజన్ల కోసం బుధవారం 'సంజీవని యోజన' అనే కొత్త ఆరోగ్య పథకాన్ని ఆయన ప్రకటించారు. ఈ పథకం ద్వారా ఢిల్లీలో 60 ఏళ్లకు పైబడిన వారంతా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స తీసుకోవచ్చని కేజ్రీవాల్ తెలిపారు. ఈ పథకం గురించి అరవింద్ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'చికిత్స ఖర్చుపై లిమిట్ లేదు. అయితే ఈ పథకం కింద చికిత్స తీసుకోవాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఆప్ కార్యకర్తలు ఒకటి లేదా రెండు రోజుల్లో మీ ఇంటికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. ఆ తర్వాత వారు ఒక కార్డు ఇస్తారు. ఆ కార్డు మీరు భద్రంగా ఉంచుకోండి. ఈ ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని అమలు చేస్తాం' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని (పిఎంజెఎవై) అమలు చేయలేదని బిజెపి విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ పథకం అమలుకు ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ..ఏడుగురు బిజెపి ఎంపీలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పథకంపై పెద్ద చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. సంజీవని యోజన పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు.

# మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగేదెప్పుడు?




తెలుగునాట జాతీయ కాంగ్రెస్‌ను సవాలు చేస్తూ నలభై ఏళ్ళ క్రితం 'తెలుగుదేశం' (1982) ప్రాంతీయ పార్టీగా ఏర్పడితే, అప్పటి నుంచి వరసగా 'తెలంగాణ రాష్ట్ర సమితి' (2001) 'ప్రజా రాజ్యం' (2008) 'వైఎస్సార్ కాంగ్రెస్' (2011) 'జనసేన' (2014) ప్రాంతీయ పార్టీలుగా ఏర్పడ్డాయి. రాష్ట్ర విభజన (2014) జరిగాక, మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి 'టీఆర్ఎస్', రెండో ఎన్నికల్లో 'టీడీపీ'ని ఓడించి 'వైఎస్సార్‌సీపీ' రెండు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చాయి. అయితే, ఇప్పుడవి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, వాటికి ఒక సొంత రాజకీయ జాగా (పొలిటికల్ స్పేస్) ఉంది. దాన్ని- కాంగ్రెస్, కమ్యూనిస్టు, తెలుగుదేశం నుంచి అవి తీసు కున్నాయి. ఈ కాలంలో ఉత్తర భారత దేశంలో పలు రాష్ట్రాల్లో బీసీ, ఎస్సీ. కులాలు ముస్లిం మైనార్టీతో కలసి కొన్ని ప్రభుత్వాలు ఏర్పడడం చూశాం. కానీ ఇక్కడ ఈ వర్గాలు తమదైన జాగాను సృష్టించుకోలేకపోయాయి. అయితే, 1991లో దేశంలో మొదలైన ఆర్థిక సంస్కరణలతో వచ్చిన-సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకర ణలలో నుంచి వచ్చిన అస్తిత్వ వాదన దళిత స్పృహకు తోడై 1994 నాటికి రాష్ట్రంలో 'మాదిగ దండోరా' ఉద్యమం మొదలయింది. ఇలా 'ప్రాంతాల' విభజన ఉద్యమాల మధ్య, ఉప-కులాల విభజన 'డిమాండ్' వచ్చింది. తొంభై దశకంలో మొదలైన 'మండల్' తర్వాత వరసగా కనిపిస్తున్న చిన్న రాష్ట్రాలు, వర్గీకరణ వంటి 'డిమాండ్ల' ఒత్తిడి మధ్య 2004 నాటికే కాంగ్రెస్ సంకీర్ణ రాజకీయాలతో ఉనికిలో నిలవడానికి సిద్ధమయింది. చివరికి రాష్ట్ర విభజనతో ఏపీకి పరి మితమైన 'టీడీపీ'ది కూడా ఇప్పుడు అదే పరిస్థితి. అలా చంద్రబాబు నాయుడు వంటి సీనియర్ నాయకుడికి,మరో రెండు పార్టీలతో కలిసి అధికారాన్ని పంచుకునే సర్దుబాటుతో సంకీర్ణ ప్రభుత్వానికి సిద్ధమైతేగాని, చిన్న రాష్ట్రంలో కూడా గెలుపు సాధ్యం కాలేదు. రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ళలోనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు తమ ఉనికిని కోల్పోయారు. ఈ రాజకీయ శూన్యత పూరించడానికి సిద్ధమైన మూడవ ప్రత్యామ్నాయం ఏది? మండల్ తర్వాత బీసీల రాజకీయ సర్దుబాటు అంటే, దాన్ని కొంతమేర అర్థం చేసుకోవచ్చు. కానీ, 80లలో దళిత మహాసభ, 90లలో 'మాదిగ దండోరా' రెండూ అప్పటి అధికార పక్షాల మీద పోరాటం చేసికూడా అవి తమదైన రాజకీయ జాగాను ఎందుకు ఇప్పటికీ స్థిరపర్చుకోలేక పోయాయి? సరే, అవి విఫలమైతే, ఆ 'జాగా' ఇప్పుడు ఎవరి స్వాధీనంలో ఉన్నట్టు? ఇది ఒక అంశం అయితే, 'దండోరా'కు సుప్రీం కోర్టు తీర్పు పరిష్కారం ఇచ్చాక అయినా, మాల-మాదిగలు కలసి తమ ఎదురుగా కనిపిస్తున్న 'రాజకీయ జాగా'ను పసిగట్టి, అందుకు అనుగుణంగా వ్యూహాలు ఎందుకు మార్చుకోలేపోతున్నారు? అందుకు సిద్ధం కావడానికి 2029 వరకూ ఉన్న వ్యవధి వీళ్ళిద్దరికీ చాలదా? లేక తెలంగాణలో కాంగ్రెస్ ద్వారా ఇప్పటికే మల్లు భట్టి విక్రమార్క (ఎస్సీ - మాల) ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు, ఇదే తమ వ్యూహం, రేపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రూపంలో తమకు అప్పగిస్తుంది అనే ఆశ వారికి ఉన్నదా? అనే సందేహాలు కలుగుతాయి. అయినా ఎన్నికలు ముగిసిన అరు నెలలకే ఇటువంటివి ఆలోచించడానికి కారణం లేకపోలేదు. దక్షిణాదిలోకి ప్రవే శానికి భారతీయ జనతా పార్టీ హైదరా బాద్ 'సిటీ' ద్వారా... తెలంగాణను ఇప్పటికే లక్ష్యం చేసుకుంది. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో 2024 నాటికి 'సంకీర్ణం' పేరుతో టీడీపీ గరిష్ఠ స్థాయిలో సర్దుబాటు చేసుకుని సరిపెట్టుకోవలసిన పరిస్థితిని 'ఎన్డీఏ' స్వయంగా పర్యవేక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ఇంకా ఐదేళ్ళ వ్యవధి ఉన్నప్పటికీ, ఢిల్లీ నుంచి పెరుగుతున్న రాజకీయ ఒత్తిడితో కావొచ్చు, పరిపాలన కంటే, రాజకీయ క్రియాశీలతను పెద్దదిగా చూపడానికిప్రాధాన్యత కని పిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు వల్ల వచ్చిన 'ఎస్సీ' వర్గీకరణ ఒక్కటే కాకుండా, నియోజకవర్గాల పునర్వర్గీకరణ వీరికి పొంచి ఉన్న మరో రాజకీయ అనివార్యత అయింది. ఈ నడుమ జనాభా లెక్కల సేకరణ పూర్తి అయితే, వర్ధమాన రాజకీయ ఆశావహులకు తాజా 'డేటా' వారి డిమాండ్‌కు కొత్త కొలమానం అవుతుంది.

# కర్షకుల పట్ల కనికరం లేని కాంగ్రెస్



సముద్రంలో తెరచాపతో నావ నడిపే నావికునికి గాలివాటాన్ని పసిగట్టి దాన్ని దరికి చేర్చే తత్వం సహజంగా ఉన్నట్టే.. సమస్య మూలాలు ఎరుకైనోడికి పరిష్కారం ఎరుకైతదట. అలాగే కొంతమందిలో నాయకత్వ లక్షణాలు సహజంగానే ఉంటాయి. అలాంటివారే విపత్కర పరిస్థితుల్లోనూ చాకచక్యంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతారు. ఆ కోవకు చెందిన నాయకుల్లో కేసీఆర్ ప్రథమస్థానంలో ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుత ప్రభుత్వ పాలనను పరిశీలిస్తే ఆ విషయం ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలను పాలకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. గద్దెనెక్కిన ఏడాదిలోనే ఊహకందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ప్రజా విజయోత్సవాల పేరిట ఉత్తర ప్రగల్భాలు పలికారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేసిందని, సంక్షేమ పథకాలు అమలుపరిచిందని, కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని అదిరిపోయే లెవెల్‌లో డప్పు కొట్టుకున్నారు. కానీ, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. బీఆర్ఎస్ సర్కార్ పాలనలో పదేండ్ల పాటు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకున్న తెలంగాణ మళ్లీ ఎమర్జెన్సీ రోజులను చూస్తున్నది. నాటి నిర్బం ధ కాండను కాంగ్రెస్ సర్కార్ పాలన తలపిస్తున్నది. బందూకు లేని ప్రజాస్వామిక తెలంగాణలో వెనుకటి పోలీస్ కవాతుల శబ్దాలతో తెల్లవారే రోజులు వచ్చాయి. నయా ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. హక్కుల గురించి నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నారు. పోరాడితే సస్పెండ్ చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ నియంతృత్వ రాజ్యమే. నిర్బంధ సామ్రాజ్యంలో పన్నెండు నెలల్లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఫార్మాసిటీ తమకు వద్దని చెప్పినందుకు 40 మందికి పైగా లగచర్ల గిరిజన రైతులకు సంకెళ్లు వేశారు. వారిని జైల్లో నిర్బంధించి అరిగోస పెడుతున్నారు. రైతులకు గుండెపోటు వచ్చినా కనికరించకపోవ డం దారుణం. ఇండ్లు కోల్పోయి రోడ్డునపడ్డ బాధితుల ఆక్రోశం, ఇంటి యజమానుల ఆత్మహత్యలతో సర్వం కోల్పోయిన కుటుంబాల ఆక్రందనలు, నేతన్నల ఆత్మబలిదానాల శోకాలను వింటూ వికృతానందం పొందుతున్న పాలకుల తీరు ఉమ్మడి పాలనను గుర్తుచేస్తున్నది. ఇదిలా ఉంటే.. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ అంటూ హైడ్రా పేరిట హంగామా చేశారు. అప్పోసొప్పో చేసి కట్టుకున్న ఇండ్లను కూల్చి బీద, మధ్యతరగతి ప్రజలను నిస్సహాయులను చేశారు. వందల కుటుంబాలను రోడ్డున పడేశారు. దిక్కుతోచక చాలామంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎంతటి దారుణం. గూడు లేనోనికి ప్రభుత్వం గూడు కల్పించాలె. అంతేగానీ, ఉన్న గూడును చెదరగొట్టకూడదు. కూడులేనోనికి సన్నబియంతో కూడుపెట్టాలె. అంతేతప్ప, కలుషితమైన బువ్వను తినిపించి పిల్లల ప్రాణాలను బలిగొనవద్దు. గుడ్డను ప్రసాదించాలె గానీ, ఇచ్చే గుడ్డ (బతకమ్మ చీర)ను లాక్కొని నేతన్నల చావులకు కారణం కావొద్దు. ఎన్నికల ముందు పిడికిలెత్తి మరీ గర్జించి చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ, కుటుంబ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తూ, కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని చెప్తూ అనవసరమైన అంశాలను తెరపైకి తీసుకొస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. తద్వారా రేవంత్ కొత్త ట్రెండ్ సృష్టించారు. అసత్య ప్రచారాలు, అసాధ్యపు గ్యారెంటీ లు, అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అయితే, అహంకార ధోరణితో విచక్షణ కోల్పోయి గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని అంగీకరించకుండా, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుచేయకుండా, ఆరు గ్యారెంటీల ఊసెత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారు. కళ్లు మూసుకొని పాలు తాగే పిల్లి తననెవరూ గమనించడం లేదని భావించే చందంగా సాగుతున్న పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలన ఎందరికో ఆదర్శం. తొమ్మిదేండ్లలో సాగు విస్తీ ర్ణం భారీగా పెరిగింది. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్‌ను కేసీఆర్ సర్కార్ సరఫరా చేసింది. ఏటా ఎకరానికి రూ.10 వేలు పెట్టుబడిసాయం అందించింది. నిరుడు వానకాలం పంట నాటికీ సుమారు రూ.80 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేశారు. ఈ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు ప్రశంసించాయి. మోదీ సర్కార్ సైతం కాపీ కొట్టింది. రేవంత్ రెడ్డి కూడా రైతుబంధు స్థానే రైతుభరోసా పేరిట ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ చేస్తానని నూటొక్క దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల సంగతి ఎప్పు డో మర్చిపోయారు. ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసినప్పటికీ, దాని వల్ల ఆటో డ్రైవర్ల జీవితం అస్తవ్యస్తమైంది. రాబడి లేక, బతుకు భారమై ప్రజాభవన్ సాక్షి గా ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పథకాలు అమలు చేస్తే కేసీఆర్‌లా చేయా లి. ఆయన తీసుకొచ్చిన అన్ని పథకాలు అద్భుతమైనవే. కానీ, ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని కాంగ్రెస్.. కోడిగుడ్డుపై ఈకలు పీకినట్టు ఈ పథకాల వల్ల అధిక శాతం అనర్హులకు లబ్ధి జరుగుతున్నదని, నిధులు దుర్వినియోగమవుతున్నాయని దుష్ప్రచారం చేసింది. కానీ, కేసీఆర్ సర్కార్ పథకాల ఫలితాలు మన కండ్ల ముందే కనిపిస్తున్నాయి. రైతుబంధు వల్ల సాగువిస్తీర్ణం రెండింతలైంది, పంట దిగుబడి మూడింతలైంది. మొత్తంగా మన తెలంగాణ కోనసీమ ను మరిపించింది. అయినప్పటికీ, ఈ సంవత్సరం పంట దిగుబడి కాళేశ్వరం వల్ల రాలేద ని, కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. బిడ్డెవరికి పుడితే ఏంటి పేరు తనదైతే చెల్లిపాయే అనే రీతిలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో ఆరు గ్యారెంటీలిస్తానని చెప్పినోడిది నాలుకనా లేక తాటిమట్టనా అని తెలంగాణ ప్రజానీకం ప్రశ్నిస్తున్నది.

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

## అంబేద్కర్ గురించి కాంగ్రెస్ దురుద్దేశపూర్వకంగా అబద్ధాలు చెబుతోంది



న్యూఢిల్లీ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ పార్లమెంటు వెలుపల ఇండియా బ్లాక్ నేతలు బుధవారం నిరసనలు చేశారు. ఈ నేపథ్యంపై అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసనలపై ప్రధాని నరేంద్రమోడీ స్పందిచారు. దళితుల ఐకాన్ అయిన అంబేద్కర్ వారసత్వాన్ని తుడిపెట్టడానికి కాంగ్రెస్ డర్టీ ట్రిక్స్ ప్లే చేసిందని మోడీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కాంగ్రెస్.. దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థవారి దురుద్దేశపూరిత అబద్ధాలు.. వారి అనేక సంవత్సరాల దుర్మార్గాలను దాచిపెడుతుందని ముఖ్యంగా వారు అంబేద్కర్‌ని అవమానించారని చెబుతుంటే.. వారు తీవ్రంగా తప్పుపడుతున్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్సీఎస్టీ వర్గాలను కించపరచడానికి ఒక రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ (కాంగ్రెస్) సాధ్యమైన ప్రతి డర్టీ ట్రిక్‌లో ఎలా మునిగిపోయిందో భారతదేశ ప్రజలు చాలాసార్లు చూశారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నిరాకరించింది' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఎస్టీ,ఎస్టీ వర్గాలపై అత్యంత దారుణమైన హత్యాకాండలు జరిగాయి. ఈ విషయాన్ని వారు తిరస్కరించలేరు. ఏళ్లతరబడి అధికారంలో కూర్చున్నారు కానీ.. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు సాధికారత కల్పించేందుకు వారు ఏమీ చేయలేదు అని మోడీ ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించారు. కాగా, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరిగింది. అయితే రాజ్యసభలో ఈ అంశంపై మంగళవారం చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 'పదే పదే అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని జపం చేస్తుంటారు. అంబేద్కర్ పేరుకు బదులు భగవంతుని పేరుని చాలాసార్లు చెబితే వారికి స్వర్గంలో అయినా స్థానం లభిస్తుందని' కాంగ్రెస్‌నేతల్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. అమిత్ షా వ్యాఖ్యలపై ఇండియా బ్లాక్ నేతలు మండిపడ్డారు. అమిత్ షా అంబద్కేర్‌ని కించపరిచారని, తక్షణమే ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పార్లమెంటు వెలుపల నిరసనలు చేశారు.

## పార్లమెంట్ ఆవరణలో ఇండియా బ్లాక్ నిరసన



న్యూఢిల్లీ : కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హెూం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్‌పరివార్ భావిస్తోందని అన్నారు. "నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి" ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు.

## జల్‌జీవన్ మిషన్‌కు రూ.70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం : పవన్




విజయవాడ : జల్‌జీవన్ మిషన్ కోసం రూ.70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. బుధవారం విజయవాడలో జల్‌జీవన్ మిషన్ అమలుపై గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో పవన్ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌లో గత ప్రభుత్వం రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నీటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటామనేది గుర్తించకముందే పైపులు వేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.70వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కోరగా, ఆయన పూర్తి వివరాలతో రావాలని సూచించినట్లు తెలిపారు. "జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకొని జల్‌శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తాం. జల్‌జీవన్ మిషన్‌ను మరింత బలోపేతం చేస్తాం. అనేకమంది అనుభవిస్తున్న నీటి సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకోవాలి. రోజుకు మనిషికి సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలనేది ప్రధాని మోడీ కల. నిరంతరం ప్రతిఒక్కరికీ నీటి సరఫరా ఉండాలనే ఆకాంక్షతో జల్‌జీవన్ మిషన్ ప్రారంభమైంది " అని పవన్ చెప్పారు.

## జమ్మూ కాశ్మీర్‌లో అగ్ని ప్రమాదం - ఆరుగురు మృతి



కథువా: జమ్మూ కాశ్మీర్‌లోని కథువాలో బుధవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు వ్యక్తులు ఊపిరాడక మరణించారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు ఆసుపత్రి పాలయ్యారని వారు తెలిపారు. జిల్లాలోని శివ నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఉన్నవారు నిద్రిస్తున్న సమయంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో స్థానికులు మంటలను గమనించి ఇంటికి చేరుకున్నారని అధికారులు తెలిపారు. బాధితులను కతువాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించగా, ఇద్దరు మైనర్‌లతో సహా ఆరుగురు మరణించినట్లు ప్రకటించారు. "పది మందిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆరుగురు చనిపోయారు, మరో నలుగురు గాయపడ్డారు" అని ఆసుపత్రిలోని సీనియర్ డాక్టర్ చెప్పారు. పొగ పీల్చడంతో ఊపిరాడక బాధితులు చనిపోయారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, కాలిన గాయాలు ఏవీ నివేదించలేదని డాక్టర్ తెలిపారు.

# ఆగిన సంగీత ఝరి



తన మహెూన్నత ప్రతిభా పాటవాలతో దేశ విదేశాల్లో కోట్లాది మంది మనసుల్ని గెలుచుకున్న సంగీత భానుడు అస్తమించాడు. భారత శాస్త్రీయ వాయిద్య కళను ప్రపంచానికి చేరువ చేసిన మ్యూజిక్ మాస్ట్రో, తబలా వాయిద్య మాంత్రికుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ నిష్క్రమణతో తబలా మూగబోయింది. తోడు వాయిద్యంగా ఉన్న తబలాకు ప్రత్యేక గుర్తింపుతెచ్చిన అద్వితీయ ప్రతిభావంతుడు ఇకలేరన్న వార్త ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచింది. ఆల్‌టైం గ్రేట్ తబలా విద్వాంసుడిగా పేరొందిన ఉస్తాద్ అల్లారఖా ఖాన్ కుమారుడైన జాకిర్ హుస్సేన్ అల్లారఖా ఖురేషికి పసిబిడ్డగా ఉన్నప్పుడే తబలాతో ఏర్పడిన అనుబంధం, అంతకు మించిన అకుంఠిత దీక్ష, అద్వితీయ ప్రతిభ ఆయన్ను సంగీత ప్రపంచంలో శిఖరాగ్రాన నిలిపాయి. శాస్త్రీయ వాయిద్య కళాకారులకిచ్చే బిరుదైన 'ఉస్తాద్' అని కాకుండా జాకీర్ బారు అని పిలవాలని కోరుకోవడం ఆయన వినమ్రతకు, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిదర్శనం. ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకొచ్చినప్పుడు ముస్లిం సంప్రదాయం ప్రకారం తండ్రి కొడుకు చెవిలో 'కల్మా' చదివి, పేరు పలికి లోపలికి తీసుకెళ్లాలి. ఉస్తాద్ అల్లా రఖా తన కొడుకు చెవిలో తబలా జతులు వినిపించాడట. ఇదే మిటని భార్య ప్రశ్నిస్తే 'నా ప్రార్థనలు ఇవే.. నేను ప్రార్థన చేసే విధానం ఇదే' అన్నాడట. తనకు గురువుల నుంచి సంక్రమించిన జ్ఞానాన్ని కొడుకుకు పంచాలన్న ఆయన తపన తండ్రికి మాట రాకూడదన్న పట్టుదల జాకీర్‌ను జగద్విఖ్యాతం చేశాయి. మూడేళ్లకే తబలాను మీటిన ఆ పసివేళ్లు ఏడేళ్లకే అకుంఠిత దీక్షతో సాధన చేశాయి. పన్నెండేండ్లకే ప్రదర్శనలిచ్చాయి. అన్ని మతాలు, అన్ని ధోరణుల విద్వాంసులతో అతి సులువుగా కలిసిపోయి తన తబలాను వారి సంగీతానికి జత చేయగలగడం జాకీర్ ప్రతిభకు, సర్వమత సారం ఒక్కటేనన్న ఆధ్యాత్మిక భావనకు తార్కాణం. 'నేను స్కూల్‌కు వెళ్లే దారిలో చర్చిలో సంగీతం వినేవాణ్ణి. గుడిలో వినిపించే భక్తి గీతాలు ఆలపించేవాణ్ణి. ప్రపంచంలో ఏ మతమూ ఇంకో మతంపైన జబర్దస్తీ చేయదు. ఏ మతమైనా చెప్పేది నీ పొరుగు వారిని ప్రేమిం చమనే' అన్న ఆయన మాటలు మతం పేరుతో విద్వేష విషం చిమ్మే తిరోగమన వాదులకు చెంపపెట్టు. 1989లో ఢిల్లీలో ప్రముఖ నాటక రచయిత సఫ్దర్ హష్మీని కాంగ్రెస్ గూండాలు హత్య చేసినప్పుడు ఆయన సృజనాత్మకంగా నిరసన తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరినీ ప్రేమించారు. తన స్నేహితుడైన ప్రముఖ సంతూర్ విద్వాంసుడు శివకుమార్ 2022లో మరణించినప్పుడు భౌతికకాయాన్ని భుజాలపై మోసి ప్రేమను చాటుకున్నారు. అందరూ వెళ్లిపోయినా చితిపక్కన విచారంగా నిలబడి కన్నీళ్లు పెట్టుకున్న ఫొటోలు వైరల్‌గా మారాయి. 'ఇదీ నిజమైన ఇండియా స్నేహానికి కుల, మత భేదాలు లేవు' అన్న నెటిజన్ల వ్యాఖ్యలు అక్షర సత్యం కదా!అందుకేనేమో క్రిస్టియన్ అయిన కథక్ నృత్యకారిణి ఆంటోనియా మిన్నెకోలాను వివాహం చేసుకున్నారు. తండ్రి అల్లారఖాకు అనారోగ్యం కారణంగా 19 ఏళ్ల వయసులో తొలిసారి అమెరికా వెళ్లి పండిట్ రవి శంకర్‌కు సహవాయిద్యం అందించే అవకాశం దక్కింది. ఆయనతోపాటు అలీ అక్బర్ ఖాన్, బీమ్‌సేన్ జోషి, మంగళం పల్లి బాలమురళీకృష్ణ, శివకుమార్ శర్మ వంటి భారతీయ సంగీత ప్రముఖులతోనే కాక అంతర్జాతీయ దిగ్గజాలందరి తోనూ చేసిన జుగల్ బందీలు అజరామరంగా నిలిచాయి. పలు సినిమాలకు సౌండ్ ట్రాక్స్ అందించడం, నటించ డమే కాకుండా మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్ వంటి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. 'వాహ్ తాజ్' వంటి ప్రకటనలతో దేశంలో ప్రతి ఇంటికీ చేరువయ్యారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, సంగీత నాటక అకాడమీ, గ్రామీ వంటి లెక్కలేనన్ని పురస్కారాలను అందుకున్నారు. హిందూ, ముస్లిం శాస్త్రీయ సంగీత భాగస్వా మ్యాన్ని స్థిరంగా ప్రచారం చేయడంతోపాటు కొనసాగాలని కోరుకున్న కళా స్రష్ట. గాత్ర సంగీతమైనా, వాయిద్య సంగీతమైనా, జుగల్ బందీ అయినా, వ్యక్తిగత ప్రదర్శన ఇచ్చినా, ఫూజన్ అయినా తనదైన శైలిలో రక్తికట్టించే ఆయన తబలా వాయిద్యం గాలిలో ఊగే గుబురు జుత్తు జనం కళ్లలో ఎప్పుడూ కదలాడుతూనే ఉంటాయి. వచ్చే ఏడాది ముంబైలో వరుసగా సంగీత కచేరిలిచ్చేందుకు సిద్ధమైన ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి ఇంతలోనే అస్తమించడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. సంగీతానికి భాష అంటూ ఉంటే అది ప్రేమ, ఐక్యత అని చాటిచెప్పిన జాకీర్ భారు ఎన్నటికీ సంగీత ప్రపంచంలో మకుటాయమానంగా వెలుగొందుతూనే ఉంటారు. కొత్త వెలుగులను అన్వేషించే భావి తరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారు.

# కేరళలో 'బాల' వికాసం



కేరళలో 'బాల' వికాసంపాఠశాలలంటే? ఏడంతస్తుల భవనాలు, ప్రహరీ గోడలు, ఖరీదైన స్కూల్ యూనిఫామ్స్ కాదు. మానవ జీవితాలను తీర్చిదిద్ది, జాతి భవిష్యత్తును రూపొందించే జీవన నిలయాలు, చైతన్య కేంద్రాలు. మానవీయ విలు వల్ని పాదుకొలిపే ఆధునిక దేవాలయాలు. అలాంటి విద్యా విధానం కేరళ రాష్ట్రంలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశాం.అక్టోబర్ 30,31న కోజికోడ్‌లో కేరళ బాల సంఘం ఏడో రాష్ట్ర మహాసభల సందర్భంగా సౌహార్ద సందేశకులుగా వెళ్లాము. అక్కడ ప్రపంచ మంతా ఒకే కుటుంబమనే విశ్వజనీన భావనకు పట్టం కడతారు. చదువులే కాదు, ఆటాపాటలతో పాటు జీవిత పాఠాలను నేర్పుతారు. తరగతి గదుల్లోనే నిజమైన పౌరులను తీర్చిదిద్దుతారు. మనిషి తత్వం, ప్రేమతత్వం, సోదరత్వం తోటివారికి తోడ్పడాలన్న ధృఢసంకల్పంతో ఏర్పడినదే కేరళ బాలసంఘం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, జాతీయోద్యమ స్ఫూర్తితో ఉచిత ఆహారం, బస్సు సౌకర్యం, కుల, మత, ప్రాంత, భాష లింగ వివక్ష లేని ప్రపంచ శాంతి, ప్రకృతి పర్యావరణ ఎజెండాగా, ఆకలి, అనారోగ్యం, పేదరికం, నిరుద్యోగం, సంపూర్ణ అక్షరాస్యత దిశగా.. బాలల హక్కుల్ని వివరిస్తూ అడుగులు వేసింది. పల్లెల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి భరోసా అయ్యింది. బాల సంఘం కేరళ మొత్తం విస్తరించింది. 14 జిల్లాలలో 210 ఏరియాలలో 2,279 గ్రామాలలో 31,258 యూనిట్స్‌లో 13 లక్షల బాలలతో విస్తరించింది. హారిపోటర్ నుండి అంతరిక్షం వరకు, గౌతమ బుద్ధుని నుంచి మహాత్మాగాంధీ వరకు, మాంటిస్సోరి నుండి గిజుబాయి వరకు ఎందరో మహనీయుల బాటలో బాల బాలికలను తీర్చిదిద్దుతున్నారు. అక్కడ పెద్దలు పిల్లలతో స్నేహం చేస్తారు. పిల్లలు చెప్పింది శ్రద్ధగా వింటారు. పిల్లల అభిప్రాయాలను తల్లిదండ్రులు పెద్దలు ఆచరించే సాంప్రదాయం వారి సంస్కృతిలోనే ఉంది. ఆంగ్లభాషతో పాటు అన్య భాషలు ఎన్ని నేర్చినా.. పాలనలో బోధనలో మాతృభాషపై మమకారం తగ్గలేదు. కేరళ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2013లోనే ఉనికిలోకి వచ్చింది. బాల కార్మిక రహిత రాష్ట్రంగా బాల కార్మికుల అక్రమ రవాణాపై పోరాడేందుకు బాలల సంరక్షణ యూనిట్ ఏర్పడి, అక్రమ రవాణా, పిల్లలు యాచకత్వం, అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిం చింది. డ్రాపౌట్స్ లేకుండా చూసే బాధ్యత చైల్డ్ హెల్ప్ డెస్క్, రెస్క్యూ ఫోర్స్ సహాయం సమన్వయంతో అధికారులు 24 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. బాల కార్మికుల జాడ కోసం వారానికి మూడు రోజులు తనిఖీలు నిర్వహిస్తారు. బాల్యం ఒక హక్కు, పిల్లల చదువుల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించి "బాల్యం బడిలోనే" ఉండాలి. కేరళ సమాజాన్ని ఒప్పించి తీర్మానం చేశారు. పాఠశాల మాత్రమే పిల్లలను పట్టించుకునే ఏకైక సంస్థగా గుర్తించింది. పిల్లల సర్వతోముఖా వికాసానికి తగినట్టుగా పాఠశాలలను అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. చదువుతోపాటు ఆటాపాటలు ఉంటాయి. ఆట స్థలాలు లేని స్కూల్స్‌కి అనుమతులుండవు. ప్రతి పాఠశాలలో పిఈటి, డ్రామా, స్క్రిప్ట్, డాన్స్ టీచర్ తప్పకుండా ఉండాలి. స్మార్ట్‌రూమ్స్ ఆధునిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు ప్రణాళిక ప్రతి బిడ్డకు ఉపయోగపడాలి. సమాజం భాగస్వామ్యం కాకుండా కేవలం ప్రభుత్వ కృషి ఫలితాలివ్వదు. అందుకే అన్ని రంగాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు అమలు జరుగుతాయి. పిల్లల మనోధైర్యానికి మార్షల్ ఆర్ట్స్ ప్రాచీన నృత్యాలు, అర్థం కాని పాఠ్యాంశాలను కళారూపాల ద్వారా అర్థం చేయిస్తారు. ఆటాపాటలు నిత్యజీవితంలో భాగమే. 'సమగ్ర' అనే పోర్టల్ ద్వారా కేరళ విద్యాశాఖ వెయ్యికి పైగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చి 45 వేల స్మార్ట్ రూమ్స్‌ను నిర్మించారు. లిటిల్ కైట్స్, ఐటి క్లబ్బులను, యూనిమేషన్స్, షార్ట్ ఫిలిమ్స్, సైబర్ భద్రత వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం గుడ్డు, వారానికి ఒకరోజు చికెన్ మూడువేల మంది పిల్లలు ఒకేసారి కలిసి భోజనం చేసే డైనింగ్ హాల్, పేరెంట్స్ విజిటింగ్ హాల్, అతిపెద్ద కిచెన్, ఆధునిక సంగీత వాయి ద్యాల శిక్షణలు, ప్రతి స్కూల్లో ఇండోర్ స్టేడియం, విద్య ఒకటే కాదు, బహుళ వైవిద్య శిక్షణలతో, ఏ విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే? ఆ రంగంలో తమ ప్రతిభాపాటవాలు, ఉపాధి అవకాశాలు ఒక్కమాటలో చెప్పాలంటే? ఒక నిరుపేద విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది. "వేనల్‌తుంబికల్" (వీధి నాటకాలు) ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో 210 బృందాలు నాలుగువేల మంది బాల కళాకారులు బాలల సామాజిక సమస్యలపై లక్షలాది మందితో ప్రదర్శనలిచ్చి పెద్దలకు సైతం చైతన్యం కల్పిస్తారు. ఆటాపాటల్లో సత్తా చాటుతున్న వారిని చిన్న వయస్సులోనే చేటరదీసి ప్రోత్సహిస్తున్నారు. శిక్షణలిచ్చి విశ్వ క్రీడల్లో విజేతలుగా నిలబెడుతున్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌లు, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మలయాళంలో బాల సాహిత్యా అకాడమీ ఏర్పడి, రచనలు, ముద్రణలు అక్కడి నుంచి వెలువడుతాయి. పుస్తక పఠనం, ప్రతి ఇంట్లో లైబ్రరీ, క్యాంపెయిన్ నిర్వహించి పఠనాసక్తిని పెంచుతారు. బాలల కార్యక్రమంలో కుటుంబాలు, పెద్దలు పాల్గొంటారు. రాజ్యాంగ పీఠికను చదివించడం బాలల అసెంబ్లీ, పార్లమెంటు కార్యక్రమాలు, లౌకిక, మానవత్వ, సమతా మమతల పండుగలు, వన భోజనాలు నిర్వహిస్తారు. సూర్య, చంద్ర గ్రహణాలు మూఢనమ్మకాలను సవాల్ చేస్తూ.. పదివేల మంది పిల్లలు రోడ్లు మీదికొచ్చి గ్రహణాన్ని వీక్షించారు. సైన్స్ వండర్ షోలతో కొత్త విషయాల్ని నేర్పిస్తారు. ఈ ప్రపంచం పిల్లలదే, ఎదగడానికి ఎల్లలు లేవు. విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో కేరళ ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తున్నది.

# పెరుగుతున్న పట్టణ జనాభా - 'కాగ్' ఆందోళన

మన దేశంలో నగరాలు, పట్టణాలు సుస్థిర అభివృద్ధిని సాధించి అహ్లాదకర జీవనానికి ఉపాధి, ఉద్యోగాల కల్పనకు నెలవులుగా బాసిల్లాల్సి ఉంది. కానీ ప్రభుత్వాల అలక్ష్యం, పట్టణ స్థానిక సంస్థ దౌర్బల్యం, యంత్రాంగం ఉదాసీనత, వ్యవస్థీకృత అవినీతి మూలంగా ఇవి జీవకళను కోల్పోతున్నాయి. ఒకవైపు ఆదాయాల కొరత, మరో వైపు కిక్కిరిసిన జనసాంద్రతతో పట్టణాలు, నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వీటికి తోడ్పాటునందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు, రాజ్యాంగం ద్వారా కల్పించ బడిన అధికారుల విభజన, స్వేచ్ఛ కల్పించాలి. బడ్జెట్‌లో నిధులు, వాటాలు పెంచాలి. తద్వారా మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది. వ్యవస్థాగత నిర్లక్ష్యం మూలంగా చెరువులు,నాళాలు కబ్జాల కారణంగా వానాకాలంలో కొద్దిపాటి వర్షాలకే వరద నీరు ముంచెత్తడంతో పట్టణాలు,నగరాలు జనావాసాలకు వరద నీరు ముంచేస్తుంది. దీంతో కాలనీలు, రోడ్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలతో పట్టణ, నగర ప్రజల్ని ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అనే అంతుపట్టని వాతావరణం కనిపిస్తుంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ బాలుడు నాలలో పడి శవమై తేలాడు. ఇలాంటి ఘటనలు ప్రతి ఏడాది ఏదో ఓచోట జరుగుతూనే ఉన్నాయి. బాధిత కుటుంబాలకు కన్నీళ్లే మిగులుస్తున్నాయి.ప్రణాళిక బద్ధమైన పట్టణీకరణతోనే ప్రజా జీవితాలు మెరుగుపడటంతో పాటు ప్రగతి ప్రస్థానం చురుగ్గా ముందుకు సాగుతుంది. పర్యావరణాన్ని దెబ్బతీయని రీతిలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, సంపదను సృష్టించడం తద్వారా అభివృద్ధికి నాందిగా మారుతాయి. అంతే కాదు, దేశంలోని గ్రామీణ ప్రజల జీవితాలు ఆర్థిక ఒడిదుడుకులతో ఉద్యోగ, ఉపాధి అవ కాశాల అన్వేషణలో పట్టణాల, నగరాల బాట పడుతున్న వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోంది. ఈ వలసలతో పట్టణ భారతం జనాభా రాబోయే కాలంలో 90 కోట్లకు చేరుతుందని పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో పట్టణాల, గ్రామాల మధ్య అభివృద్ధిలో సమతూకం పాటించాలి. పట్టణా(నగరా)ల్లో పెరుగుతున్న జనాభా తగినట్లుగా వసతుల



కల్పనపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి. దేశవ్యాప్తంగా నగర, పట్టణ స్థానిక సంస్థల్లో పరిస్థితులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆందోళన వ్యక్తం చేస్తుంది. వనరులకు వ్యయానికి మధ్య తీవ్ర అంతరాన్ని కాగ్ ఎత్తి చూపింది. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని పట్టణ స్థానిక సంస్థల్లో ఈ అంతరం 42 శాతంగా ఉందని గుర్తించింది. ఇవి చేసే వ్యయంలో 29శాతం మాత్రమే ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి పనికి వెళ్తున్నదని వివరించింది. వీటిలో పనిచేసే సిబ్బందిలో సగటున 37శాతం ఖాళీలు ఉన్నాయి.రెండు తెలుగు రాష్ట్రాలతో సహా 18 రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. మనదేశంలో పట్టణ స్థానిక సంస్థల అధికారాన్ని కల్పించే 74వ రాజ్యాంగ సవరణ 1993లో అమల్లోకి వచ్చింది. అయితే, 31 ఏండ్ల తర్వాత కూడా ఈ 18 రాష్ట్రాలు ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడం లేదని కాగ్ గుర్తించింది. 18 రాష్ట్రాల్లో 74 వ రాజ్యాంగ సవరణ అమలు విషయంలో ఆడిట్ నివేదికల పోలికలను కాగ్ ఇటీ వల విడుదల చేసింది. తెలంగాణ, ఏపీలతో పాటు అస్సాం, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, కేరళ, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిస్సా, పంజాబ్, రాజస్థాన్, తమిళ నాడు, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మొత్తం 393 పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌ఎస్ జీ)లను ఇది కవర్ చేసింది. కాగ్ సమాచారం ప్రకారం.. పట్టణ సంస్థలు సగటున 32శాతం రెవెన్యూ సొంతంగా సమకూర్చుకుం టున్నాయి. మిగతాది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తుంది. పదహారు రాష్ట్రాల్లోని పట్టణ సంస్థలకు నియామకాల విషయంలో ఎలాంటి అధికారం లేకపోవడం గమనార్హం. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రాలు.. పట్టణ స్థానిక సంస్థలకు పద్దెనిమిది పనుల్ని పంపిణీ చేయాలి. అందులో పట్టణ ప్రణాళిక, భూమి విని యోగం, నిర్మాణ నియంత్రణ, నీటి సరఫరా, ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక, ప్రజారోగ్యం వంటివి ఇందులో ఉంటాయి. నాలుగు మాత్రమే పూర్తిగా స్వయం ప్రతిపత్తితో ఉన్నాయని కాగ్ పేర్కొన్నది. ప్రణాళిక వంటి కీలకమైన విధుల్లో రాష్ట్రాలు పట్టణ స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేయాలని కాగ్ సిఫారసు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యం, రాజకీయ గ్రహణం వీడాలి. రోజురోజుకూ పెరిగిపోతున్న పట్టణ జనాభాకు ప్రణాళికాబద్ధమైన ప్రగతి చాలా అవసరమన్నది గుర్తించాలి.